సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18వ వసంతంలోకి...
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం 4, నవంబర్ 2024
8 పేజీలు



# ఉద్యోగుల సహకారంతోనే రాష్ట్ర అభివృద్ధి

- ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు
- రాబోయే మార్చి తరువాత ఆర్థికపరమైన సమస్యల పరిష్కారానికి కృషి
- టి.జి.ఈ.జే.ఏ.సి ఆధ్వర్యంలో నిర్వహించిన సకల ఉద్యోగుల కార్తీక మాస వన
- సమారాధన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు

రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి



8లో



- స్మార్ట్ కార్డు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రామాణికం
- కులగణనతోనే రాజకీయ ఉద్యోగ విద్య రిజర్వేషన్ల సాధ్యం
- ప్రతి నియోజకవర్గానికి ఇంటర్నేషనల్ విద్యాలయం
- ఎస్టి నియోజకవర్గంలో 15వేల ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం

# రాబోయే పదేళ్లు తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యమే...

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్ )- రాబోవు 10 ఏళ్ల కాలం లో తెలంగాణలో ఇందిరమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగుతుందని రాష్ట్ర రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు, ఆదివారం ఇల్లందు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్ అధ్యక్షతన నిర్వహించిన ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసి చేసిన అప్పులను ఎగనామం పెట్టారన్నారు. వీటన్నింటిని సరి చేసుకుంటూ గత ప్రభుత్వ అప్పులను వడ్డీలను చెల్లిస్తూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీలో అమలు చేస్తూ ముందుకు సాగుతుంటే ఓర్వలేని టిఆర్ఎస్ నేతలు ఆరోపాలు చేస్తున్నారన్నారు.

2వ పేజీలో...

# మారణాయుధాలతో విరుచుకుపడ్డ మావోయిస్టులు





చర్ల, సూర్య (మేజర్ న్యూస్) - ఛత్తీస్గఢ్ రాష్ట్రం సుకుమా జిల్లాలో మావోయిస్టులు రెచ్చిపోయారు. వారాంతపు సంతలో మారణాయుధాలతో సైనికులపై విరుచుకుపడ్డారు. సుకుమా జిల్లా జేగురుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగిన వారాంతపు సంతలో బందోబస్తు నిర్వహిస్తున్న జవానులపై మావోయిస్టు యాక్షన్ టీము సభ్యులు ఒక్కసారిగా దాడి చేసారు. ఈ ఘటనలో ఇద్దరు జవానులు తీవ్రంగా గాయపడ్డారు. వారివద్ద నుంచి ఆయుధాలు స్వాధీనం చేసుకుని సమీపంలోని అటవీ ప్రాంతానికి తప్పించుకుని వెళ్ళారు. గాయపడిన సైనికులు కరటం దేవా, సోడి కన్న లను ప్రథమ చికిత్స కోసం జేగురుగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

2లో

# రైతు శ్రేయస్సే ఫ్యూచర్ క్రాఫ్ట్ కేర్ లక్ష్యం

ఫ్యూచర్ క్రాప్ కేర్ ప్రై॥ లి॥
నూతన పెస్టిసైడ్స్, సీడ్స్ ఎరువుల దుకాణం

చింతకాని సూర్య మేజర్ న్యూస్ : రైతు సోదరులకు వ్యవసాయ రంగంలో నూతన వరవడితో ఫ్యూచర్ క్రాఫ్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నాగులవంచ కేంద్రంలో రైతులకు అందుబాటులో అన్ని రకాల బ్రాండెడ్ నాణ్యమైన పురుగు మందులు ఎరువులు విక్రములు అందుబాటులో ఉండేందుకు నూతనముగా షాపును ప్రారంభిస్తున్నామని సంస్థ సీఈవో వడ్రానపు శివకుమార్ తెలియజేశారు. రైతు శ్రేయస్సు కోసం ఫ్యూచర్ క్రాఫ్ కేర్ సంస్థ పనిచేస్తుందని తమ వద్ద నాణ్యమైన విత్తనాలు పురుగుమందులు ఎరువులు లభిస్తాయని ఆయన అన్నారు ఈ సదవకాశాన్ని మండలంలోని రైతులు వినియోగించుకోవాలన్నారు.

# ఘనంగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు




2లో

ప్రారంభోత్సవ ఆహ్వానము
ప్రియమైన రైతు సోదరులకు విజ్ఞప్తి !
నేడే అనగా ది. 04-11-2024 సోమవారం రోజున
డోర్ నెం. 6-174, బోనకల్ రోడ్, నాగులవంచ గ్రామం,
చింతకాని మం॥, ఖమ్మం జిల్లా నందు.
ఫ్యూచర్ క్రాప్ కేర్ ప్రై॥ లి॥
నూతన పెస్టిసైడ్స్, సీడ్స్ ఎరువుల దుకాణం
ప్రారంభిస్తున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాము.
మావద్ద : అన్నిరకాల బ్రాండెడ్, నాణ్యమైన పురుగుమందులు,
ఎరువులు మరియు విత్తనములు లభించును.
ప్రారంభోత్సవ ఆఫర్ :
ప్రతి రూ॥ 1,000/-ల బిల్లింగ్ పైన
ప్రత్యేక బహుమతి కలదు.
కావున రైతు సోదరులందరూ
ఈ సదవకాశాన్ని సద్వినియోగపరచుకోగలరని మనవి.
ఫ్యూచర్ క్రాప్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్
బోనకల్ రోడ్, నాగులవంచ గ్రామం, చింతకాని మం॥, ఖమ్మం జిల్లా.
సెల్ : 9281147947

# రాబోయే పదేళ్లు తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యమే





మొదటి పేజీ తరువాయి

ఎవరిని ఆరోపణ చేసిన అవమానాలు చేసిన ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు అన్ని సంక్షేమ పథకాలను వచ్చే నాలుగేళ్లలో అందజేసి మరో 10 ఏళ్లు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగే విధంగా పాలన చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రణాళిక రూపొందించుకున్నారన్నారు. అందులో భాగంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలని ఉద్దేశంతో ఒకే ఒక ప్రామాణిక కార్డుతో రేషన్ ఇందిర మైండ్లు పెన్షన్ ఆరోగ్యశ్రీ వంటి పథకాలను పొందేందుకు స్మార్ట్ కార్డును తీసుకువస్తున్నట్లు ఇందుకోసం ఇప్పటికే పైలెట్ ప్రాజెక్టు కింద కొన్ని ప్రాంతాలను ఎంపిక చేసి అమలు చేస్తున్నామన్నారు ఈ స్మార్ట్ కార్డు ద్వారానే అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందవచ్చు అన్నారు. ప్రతి పేదవాడి కుటుంబంలోని పిల్లలంతా కార్పొరేట్ సాయి విద్యను అభ్యసించేందుకు ప్రతి నియోజకవర్గంలో 150 కోట్ల రూపాయలతో 22 ఎకరాల విస్తీర్ణంలో ఇంటర్నేషనల్ ప్రమాణాలతో కూడిన కార్పోరేట్ విద్యాలయాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు త్వరలో ఇల్లందు నియోజకవర్గంలో సైతం ఈ పాఠశాల నిర్మాణానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. ఇక త్వరలో పేదవాడింటికల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు ఇందులో భాగంగా ప్రతి నియోజకవర్గానికి 3500 మంజూరు చేస్తున్నామని తెలిపారు స్థానిక ఇల్లందు పినపాక భద్రాచలం కారేపల్లి నియోజకవర్గాలు ఎస్టి రిజర్వుడ్ స్థానాలని వీరు కోరిన విధంగా వెసులుబాటును బట్టి 5000 కాకుండా 15 వేల ఇండ్లు ఇచ్చేందుకు ప్రభుత్వం తో మాట్లాడి మంజూరు చేయిస్తానన్నారు ఈ నాలుగేళ్ల కాలంలో 20 లక్షల ఇండ్ల నిర్మాణం చేపట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రణాళిక రూపొందించి బడ్జెట్ కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు అంటే కాంగ్రెస్ అంటే ఇందిరమ్మ ఇండ్లనేది గత దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హయాంలో 19 నిర్మాణం చేపట్టి ఈ ముద్రవేశారన్నారు. ఇక ఎన్నికల సమయంలో భవిష్యత్తు దేశ ప్రధాని రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు దేశంలో ఎక్కడా లేనివిధంగా కుల గణన కార్యక్రమాన్ని చేపట్టారని ఈ కుల గణన పూర్తి చేసిన తర్వాత దీని ప్రకారం రాజకీయ విద్యా ఉద్యోగ అవకాశాలను కల్పించనున్నట్లు తెలిపారు. రైతు రుణమాఫీపై తప్పుడు ఆరోపణ చేస్తున్న అధికారం కోల్పోయి మతిస్థిమితంతో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులుకు చెంపపెట్టుగా ఇచ్చిన మాట ప్రకారం 18 వేల కోట్ల రుణమాఫీ చేయడం జరిగిందని, 13వేల కోట్ల రూపాయల రుణమాఫీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నేతృత్వంలో రాబోయే రెండు నెలల్లో రైతుల ఖాతాలో జమ చేయనున్నట్లు తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో రైతాంగానికి కేటాయించని బడ్జెట్ నిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 72 వేల కోట్ల రూపాయలను బడ్జెట్లో కేటాయించిన ఘనత తెలంగాణకు దక్కుతుందని తెలిపారు ఎవరిని కుట్రలు పన్నిన తెలంగాణలో కొనసాగేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని దీని ప్రజలు గుర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎంపి బలరాం నాయక్, ఎమ్మెల్యేలు కోరం కనకయ్య తెల్ల వెంకటరావు పాయం వెంకటేశ్వర్లు రాందాస్ నాయక్, కార్పొరేషన్ చైర్మన్ గోపాల్ రెడ్డి మువ్వ విజయబాబు, ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, ఎమ్మెల్సీ బాలస్వామి లక్ష్మీనారాయణ మాజీ ఎంపీటీసీలు జడ్పీటీసీలు ఎంపీపీలు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## మారణాయుధాలతో విరుచుకుపడ్డ మావోయిస్టులు

మొదటి పేజీ తరువాయి

దాడి అనంతరం తప్పించుకున్న మావోయిస్టుల కోసం సెర్చ్ ఆపరేషన్ జరుగుతున్నట్లుగా పోలీసు అధికారులు తెలిపారు. వరుస ఎన్కౌంటర్లు, లొంగుబాట్లతో సతమతమవుతున్న మావోయిస్టు పార్టీ ప్రతీకారేచ్ఛతో రగిలిపోతూ ఈ మధ్యకాలంలో వరుస ఘటనలకు పాల్పడుతుంది. అక్టోబర్ నెలలో బీజాపూర్, సుకుమా జిల్లాల్లో ఇన్ఫార్మర్ నెపంతో గ్రామస్తులను హత్య చేయడం, భద్రతా దళాలపై ఐఈడీ దాడులు చేయడంతో పాటు బీజాపూర్ జిల్లాలోని బిజెపి నేతలకు హెచ్చరికలు జారీచేసి ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తుంది. కాగా గత నెలలో మావోయిస్టు పార్టీ ఆవిర్భావ వార్షికోత్సవాలు జరిగిన నేపథ్యంలో తెలంగాణ, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల సరిహద్దుల్లో జరిగే వారాంతపు సంతలకు తెలంగాణ వ్యాపారులెవరూ వెళ్ళలేదు. గతంలో వారాంతపు సంతల్లోనే మావోయిస్టులు పలువురిని హతమార్చడం, అపహరించడంతో ఈ మధ్యకాలంలో కొన్ని సంతలు సిఆర్పిఎఫ్ జవానుల భద్రత నడుమ జరుగుతున్నాయి. అయితే ఈసారి మావోయిస్టులు నేరుగా జవానులపైనే దాడికి తెగబడడం చర్చనీయాంశమైంది.

## సేవాదళ్ శతాబ్ది ఉత్సవాలకు భారీగా తరలిరండి

### సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొదుమూరి దయాకర్ రావు



**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–** ఈనెల 20వ తేదీన గాంధీభవన్ లో జరిగే సేవాదళ్ శతాబ్ది ఉత్సవాలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు భారీ సంఖ్యలో తరలి రావాలని సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొదుమూరి దయాకర్ రావు పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన చంద్రుగొండలో మీడియాతో మాట్లాడుతూ.. సేవాదళ్ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హైదరాబాద్ గాంధీభవన్ లో ఈనెల 20వ తేదీన శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి నేషనల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, నేషనల్ సేవాదళ్ అధ్యక్షుడు లాల్ జి దేశురాయ్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్, పాల్గొననున్నారు. కావున ఉమ్మడి ఖమ్మం జిల్లా సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భారీ సంఖ్యలో పాల్గొని శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు

**చుంచుపల్లి ,సూర్య (మేజర్ న్యూస్ )–** భద్రాద్రి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు జరగనున్న అండర్ 17 బాల బాలికల రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆనందఖని ఆవరణలో ప్రారంభమైన ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పాల్గొని మాట్లాడారు. పోటీలలో పాల్గొనే క్రీడాకారులు తాము పరిస్థితుల నుంచి ఎక్కడి నుంచి వచ్చాము అని కాకుండా,గెలవాలనే కాంక్ష ఎక్కువగా ఉండాలని అప్పుడే విజయం సాధించగలరని అన్నారు. పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో సైతం పాల్గొనడం వల్ల జీవితంలో చక్కగా స్థిరపడవచ్చు అని పేర్కొన్నారు. జిల్లాలో క్రీడాభివృద్ధికి తన వంతుగా కృషి చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని అన్నారు. రాష్ట్రస్థాయి పోటీల ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేశారు.



### టీం ఛాంపియన్షిప్ లో కాంస్య పతకం సాధించిన ఆతిధ్య జట్టు

68వ రాష్ట్రస్థాయి పాఠశాలల అండర్ 17 బాల బాలికల టేబుల్ టెన్నిస్ పోటీలు స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఆనందఖని ఆవరణలో ఆదివారం ఉదయం ప్రారంభమయ్యాయి. టీం, ఛాంపియన్షిప్,వ్యక్తిగత అంశాల్లో ఈ పోటీలు నిర్వహించి తెలంగాణ రాష్ట్ర జట్టును ఎంపిక చేసి జాతీయస్థాయి పోటీలకు పంపనున్నారు. ఈ పోటీలలో టీం ఛాంపియన్షిప్ విభాగంలో ఆతిద్య ఉమ్మడి ఖమ్మం జిల్లా బాలికల జట్టు తృతీయ స్థానం సాధించింది బాలుర జట్టు సైతం అద్భుతమైన ప్రతిభ కనబరిచి క్వార్టర్ ఫైనల్స్కు చేరుకుంది. ఆదివారం సాయంత్రం నుంచి వ్యక్తిగత పోటీలను నిర్వహించనున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం వెంకటేశ్వరా చారి ఎస్ జి ఎఫ్ కార్యదర్శి నరేష్ కుమార్తో పాటు ఈ పోటీల రాష్ట్ర పరిశీలకులు మామిడి సంతోష్, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు బట్టు ప్రేమ్ కుమార్, యనమదల వేణుగోపాల్, లక్ష్మయ్య,శేఖర్, స్టెల్లా, రాము, కవిత, సీతాదేవి, సుజాత,నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

## ఈనెల 5 నుండి 11 వరకు విద్యార్థి అమరవీరుల సంస్మరణ సభలు నిర్వహించాలి : జె. గణేష్




**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** నవంబర్ 5 నుండి 11 వరకు విద్యార్థి అమరవీరుల సంస్మరణ సభలను ప్రతి విద్యాలయంలో ఘనంగా నిర్వహించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ( పిడిఎస్యు ) జిల్లా ప్రధాన కార్యదర్శి జే. గణేష్ పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యవర్గం ముద్రించిన గోడపత్రికలను ఆదివారం ఇల్లందు పట్టణంలోని కరెంట్ ఆఫీస్ సెంటర్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి జె గణేష్ మాట్లాడుతూ శాస్త్ర విద్య సాధనకై, సమసమాజ స్థాపన కొరకు, నూతన ప్రజాస్వామిక విప్లవంలో తమ వంతు భాగస్వామ్యం అవుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం కై పోరాటాల నిర్వహిస్తున్నామన్నారు. మతోన్మాదుల చేతిలో, రౌడిల, గుండల దాడిలో, రాజ్యహింసలో ఎందరో విద్యార్థులు అమరులు అయ్యారని, విద్యార్థి ఉద్యమంకై తమ నిండు ప్రాణాలను త్యాగం చేస్తూ ఉద్యమాలను మరింత ఉధృతం చేశారని పేర్కొన్నారు.నేడు విద్యారంగంలో కనీస మౌలిక. మార్పులు జరిగాయి అంటే అది విద్యార్థి అమరుల త్యాగ ఫలితమేనన్నారు. అవకాశవాద, సంస్కరణ వాద విధానాలను వ్యతిరేకిస్తూ విద్యార్థులను ఐక్యం చేస్తూ కొనసాగుతున్న విప్లవ విద్యార్థి సంఘం పిడిఎస్యు అమరుల త్యాగాలను కీర్తిస్తూ రాష్ట్ర కార్యవర్గ పిలుపుమేరకు జిల్లాలోని ప్రతి విద్యాలయాల్లో విద్యార్థుల సంస్మరణ సభలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, సాయి, పవన్, నవీన్, సతోస్, గణేష్, చందు తదితరులు పాల్గొన్నారు.

## దశదిన ఖర్మ లో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు





**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )-** అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన అంకంపాలెం గ్రామ వాసి అనసూరి జగన్ సతీమణి సునీత దశదినకర్మ కార్యక్రమంలో జిల్లా రాజకీయ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు పాల్గొని మృతురాలి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులను ఓదార్చారు అకాల మరణం చెందిన మృతురాలి బిడ్డలకు ధైర్యం చెప్పి నేనున్నాను అంటూ భరోసా కలిగించారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పైడితోపాటు బొ ల్లికొండ ప్రభాకర్, పైడి లక్ష్మణరావు,తదితరులు నివాళులర్పించారు..

## అమరులైన విప్లవకారుల ఆశయ సాధన కోసం నిరంతరం పోరాటం చేయాలి

### న్యూ డెమోక్రసీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉమర్..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** భూమికోసం భుక్తి కోసం దేశ విముక్తి కోసం అమరులైన విప్లవకారుల ఆశయ సాధన కోసం నిరంతరం పోరాటం చేయాలని న్యూడెమోక్రసీ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ ఉమర్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని మర్రిగూడెం, బుచ్చన్న గూడెం గ్రామాల్లో అమరులైన విప్లవకారుల కోసం సంతాప సభలు న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొని మాట్లాడుతూ నిరుపేదల హక్కులు మౌలిక వసతులు ఏర్పాటు కోసం ఎందరో విప్లవకారులు వారి అమూల్యమైన ప్రాణాలను బలిదానాలు చేశారని, వారి ఆశయ సాధన కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక విధానాలు పై పోరాటం చేయాలన్నారు. ప్రభుత్వాలు ప్రశ్నించే గొంతుకులను నొక్కివేస్తుందని, ఇప్పటికే మేధావుల




మీద తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపిస్తున్నారన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలకి ప్రజలే పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజనల్ నాయకులు కొండపనేని కృష్ణయ్య మండల నాయకులు రథం వెంకన్న, కె రామారావు, సంగీతరావు, అద్దం శ్రీను, నగేష్, మంగయ్య, రమాదేవి, కాంతమ్మ, భద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## సిసిఐ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

### పత్తి క్వింటాకు 8000 రూపాయలు మద్దతు ధర ఇవ్వాలి

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** టేకులపల్లి మండలం లో సిసిఐ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి పత్తి కొనుగోలు చేయాలని, క్వింటాలుకు 8వేల రూపాయలు గిట్టుబాటు మద్దతు ధర ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎజె రమేష్, జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం అందుగులగూడెం గ్రామం లో సిపిఎం మండల కమిటీ సమావేశం లో వారు పాల్గొని మాట్లాడుతూ, మండలం లో పత్తి రైతులకు గిట్టుబాటు ధర లేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు.తేమ శాతం పేరుతో దర తగ్గించి , కొనుగోలు చేస్తున్నారని విమర్శించారు.పది వేల ఎకరాల భూముల్లో పత్తిపంట పండిస్తున్నారని, సీసీఐ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మండలంలో జాతీయ రహదారి లో భూములు కోల్పోతున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, బహిరంగ మార్కెట్లో ఉన్న



విదంగా భూముల ధర పదిలక్షల రూపాయలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఈసం నరసింహారావు, మండల కమిటీ సభ్యులు కడుదుల వీరన్న, పూనెం స్వామి, కుంజ రమేష్, పూనెం చంద్రశేఖర్, దొడ్డ సావిత్రి, దనసర వీరాస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## అమరుల ఆశయ సాధనకు కృషి చేద్దాం

### అమరులకు నివాళులర్పించిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)-** మండల పరిధిలోని అన్నారుపాడు గ్రామంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా మండల కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించారు.కామ్రేడ్ బానోతు వీరు అధ్యక్షతన జరిగిన సంస్మరణ సభను ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద మండల కార్యదర్శి బానోతు ధర్మ మాట్లాడుతూ భూమి కొరకు,భుక్తి కొరకు,దేశ విముక్తికై భారత విప్లవ ఉద్యమంలో అనేక మంది విప్లవకారులు అమరులైయ్యారని అన్నారు.అమరవీరుల ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ భూనీ ఉద్యమంలో పాల్గొనాలన్నారు.కేంద్రంలో,రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రభుత్వాలను నిలదీస్తూ పోరాడాలని,కమ్యూనిస్టులుగా ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై




ఉద్యమించాలన్నారు.అలా జరిగినప్పుడు మాత్రమే అమరుల ఆశయ సాధనకు కృషి చేసిన వారమవుతామని అన్నారు.ప్రతి కమ్యూనిస్టు విప్లవ కార్యకర్త అమరులు చూపిన బాటలో పయనించి వారి ఆశయ సాధనలో భాగస్వామి కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు ధన్వంతరావు,వీరన్న,జగదీష్,చందు,నరేష్,సుజాత,కళ్యాణ్,బీమా ,భోజ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా లింగయ్య, జాఫర్ ఏకగ్రీవ ఎన్నిక



### ఉద్యమకారులను స్వరాష్ట్ర యోధులుగా గుర్తించాలి

### ప్రతి ఉద్యమకారుడికి పింఛన్, ఇంటి స్థలం ఇంటి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

### ప్రభుత్వ పథకాల్లో మొదటి ప్రాధాన్యత ఉద్యమకారులకు ఇవ్వాలి





**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణ స్వరాష్ట్రం కోసం అలుపెరగని పోరాటాలు నిర్వహించి. తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడంలో ముఖ్య భూమిక పోషించిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం (జేఏసీ) ఉమ్మడి చంద్రుగొండ, మండలం నూతన కమిటీని ఆ సంఘం బాధ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం చంద్రుగొండ మండల కేంద్రంలో ఉమ్మడి మండలాలైన చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, మండలాల మలిదశ ఉద్యమకారుల సంఘం (జేఏసీ) ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల సమస్యలు ప్రభుత్వ దిష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారం అయ్యేలా చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం నూతన కమిటీని సంఘం బాధ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా గాదె లింగయ్య, మండల ప్రధాన కార్యదర్శి గా ఎస్కే జాఫర్, ఉపాధ్యక్షులుగా వేముల హరీష్, కోశాధికారిగా ఎస్కే అన్వర్, సహాయక కార్యదర్శిగా ఎండి జాకీర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా వరికూటి వెంకట్రావు, కార్యవర్గ సభ్యులుగా మోడెం నగేష్, టి బీముడు, శ్రీరాం రమేష్, బి శ్రావణ్, గుగులోతు రమేష్, ఎండి బాబు, పోట్రు వెంకటేశ్వరరావు, గౌరవ అధ్యక్షులుగా ఎస్కే ఉమర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం అలుపెరగని పోరాటాలు నిర్వహించి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని. సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారుల కనీస అవసరాలను కూడా గత ప్రభుత్వం దృష్టి సారించలేదు అన్నారు. ఇప్పుడు నూతనంగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వ పథకాల్లో మొదటి ప్రాధాన్యత వారికే ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఆ హామీ మేరకు ఉద్యమకారులందరికీ స్వాతంత్ర సమరయోధులు లాగానే తెలంగాణ స్వరాష్ట్ర యోధులుగా గుర్తించి వారికి ప్రత్యేకంగా గుర్తింపు ఇవ్వాలన్నారు. ప్రతి ఉద్యమకారుడికి రూ 5000 రూపాయల పింఛను, ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి ఇందిరమ్మ కాలిని, ఉద్యమకారులకు రూ 10 లక్షల ఇన్సూరెన్స్ బీమా, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఉద్యమకారుల పిల్లలకు విద్యా ఉపాధి అవకాశాల్లో ప్రత్యేక రిజర్వేషన్లు, అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల సమస్యలు పరిష్కారం కోసం తామెప్పుడు అండగా ఉంటామని భరోసా కల్పించారు. తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు (జేఏసీ) నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమావేశానికి ముందుగా తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన అమరవీరులకు ఐదు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు రామిశెట్టి సైదయ్య, సుంకర రామారావు, ఆకుల శ్రీనివాస్, దుంప అర్జున్, ఎండి నాబీద్, చల్లపల్లి రాజా, జల్లేళ్ళ రాము, ఎస్.కె అబ్బాస్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**మండల పరిధిలోని ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001-02, పదో తరగతి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 23 సంవత్సరాల తర్వాత



మిత్రులను కలుసుకోవడంతో అందరూ ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం తమకు విద్యాబుద్ధులను నేర్పించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. చిన్ననాటి జ్ఞాపకాలు నెమరువేసుకుంటూ ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అప్పారావు, సైదయ్య, పూర్వ విద్యార్థులు శ్రీనివాస్, ఇజహర్ హుస్సేన్, శ్రీను, శివ, శ్రావణ్, దివ్య, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు అందించాలి

**గతంలో కేటాయించిన ఇందిరమ్మ ఇండ్ల పెండింగ్ బిల్లును చెల్లించాలి**

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు**





**కరకగూడెం: సూర్య (మేజర్ న్యూస్) –** అర్హులైన పేదలందరికీ రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు వారు ఆదివారం కరకగూడెం పార్టీ మండల కమిటీ సమావేశం కొమరం మల్లక్క అధ్యక్షతన రేగళ్లలో జరిగింది ఈ స వ మా వే శా ని కి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల విషయంలో గతంలో కేటాయించిన ఇల్లులు పూర్తిస్థాయిలో బిల్లులు కాక అప్పులు సప్పులు చేసి ఇల్లులు నిర్మించుకున్నారని పూర్తిస్థాయిలో బిల్లులు చెల్లించడంలో తీవ్ర వైఫల్యం ఉందని వారన్నారు తక్షణమే పెండింగ్ బిల్లు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లను నిజాయితీగా ఇవ్వదలుచుకుంటే పార్టీ కార్యకర్తలతో కమిటీలు ఎందుకని గత ప్రభుత్వంలో లాగానే పార్టీ కార్యకర్తలకు ఇచ్చుకునే విధానం సరైంది కాదని అర్హులైన పేద వారందరికీ రాజకీయాలకతీతంగా చెల్లించాలని వారు డిమాండ్ చేశారు కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని కాపాడుకోవడం కోసమే ఆరు గ్యారంటీలను పావుగా వాడుకుంటుందని వాటిని అమలు చేసే పరిస్థితి లేదని వారు దుయ్యబట్టారు వ్యవసాయ కూలీలకు ఇస్తానన్న రూ12000లు ఎప్పుడు ఇస్తారు చెప్పాలని వారు డిమాండ్ చేశారు గతంలో కేటాయించిన ఇందిరమ్మ ఇండ్ల పెండింగ్ బిల్లులపై త్వరలోనే పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న మండల కార్యదర్శి కొమరం కాంతారావు మండల కమిటీ సభ్యులు సర్ప సత్యం బిలపాటి శంకరయ్య కనితి రాము కోవాసి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రుగొండలో వ్యక్తి అదృశ్యం



**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–** చంద్రుగొండ ఎస్సీ కాలనీకి చెందిన వ్యక్తి అదృశ్యమై ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఎలా ఉన్నాయి... అంబేద్కర్ కాలనీకి చెందిన బడుగు చిన్న ఎల్లయ్య (49) చంద్రుగొండ ప్రధాన సెంటర్ లో హమాలీగా పనిచేస్తున్నాడు. ఇతనికి మద్యం అలవాటు ఉండటంతో నిత్యం మద్యం సేవించి ఇంటికి వస్తుంటాడు. అందులో భాగంగా దీపావళి పర్వదినాన కూడా అధికంగా మద్యం సేవించి ఇంటికి రావడంతో భార్య బడుగు పార్వతి ఎల్లయ్యను మందలించింది. దీంతో ఆయన మనోవేదనకు గురై ఎవరికి చెప్పకుండా ఇంటిలో నుంచి వెళ్లిపోయాడు. కంగారుపడిన కుటుంబ సభ్యులు వెంటనే బంధువులకు, స్నేహితులకు, ఫోన్లు చేసి సమాచారం తెలుసుకున్నారు. ఎల్లయ్య ఇక్కడ రాలేదని వాళ్లు సమాధానం చెప్పడంతో కంగారు పడిన కుటుంబ సభ్యులు. ఆదివారం చంద్రుగొండ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## గ్రామీణ ప్రాంతాల్లో మట్టితో సాంప్రదాయ కట్టడాలపై శిక్షణ

**మన్నిక గలిగిన నిర్మాణాలను సహాయపడటం ప్రధాన లక్ష్యం.**

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.**




**కొత్తగూడెం కలెక్టరేట్ ,సూర్య (మెజార్ న్యూస్ )–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎర్త్ ఫౌండేషన్ , సిఎస్ఈబి పద్ధతులతో మట్టి నిర్మాణాన్ని ప్రారంభించడం జరుగుతుంది. ఈ విధానం నేర్పించుటకు అవసరమైన మిషనరీ తెప్పించి, బెంగళూరుకు చెందిన శిక్షకులచే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ ద్వారా సాంప్రదాయ మట్టి నిర్మాణలకు ఆధునిక సాంకేతికను జోడించి, పటి ష్టమైన,చక్కటి భవనాలు నిర్మించడం సాధ్యమవుతుందని . ఈ కార్యక్రమానికి వచ్చే మంగళ బుధవారాలలో రెండు రోజుల పాటు భద్రాచలంలోని యూత్ ట్రైనింగ్ సెంటర్లో బెంగళూరుకు చెందిన శిక్షకుడిచే ట్రైనింగ్ ఇవ్వబడుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గం నుండి కొంతమందిని ఎంపిక చేసి సుమారు 50 మందికి ఇంజనీరింగ్ శాఖ, డి ఆర్ డి ఏ ( ఎన్ఆర్ఈజీఎస్ / సెర్ప్ )నుండి, ఐటిఐ, విద్యాశాఖ నుండి టీచర్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు తాపీ మిత్రులకు ఈ విధానం గురించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.

# వైభవంగా పిఆర్ షటిల్ ఇండోర్ స్టేడియం ప్రారంభం






**రిబ్బన్ కత్తిరించి ప్రారంభించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్**

**యువత సద్వినియోగం చేసుకోవాలని సూచన**

**నిర్వాహకుల ఆలోచన గొప్పదన్న:ఎమ్మెల్యే**

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) :** మండల కేంద్రంలో సుమారు 20 లక్షల రూపాయలతో కల్లోజి బ్రదర్స్ నిర్మించిన పిఆర్ షటిల్ ఇండోర్ స్టేడియం ను ఆదివారం వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ లాంఛనంగా ప్రారంభించారు.ముందుగా షటిల్ స్టేడియం ప్రారంభోత్సవ వేడుకకు ముఖ్యఅతిధులుగా హాజరైన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్,జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,సొసైటీ మాజీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి లకు కల్లోజీ బ్రదర్స్ ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే రిబ్బన్ కత్తిరించి,పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు.ప్రారంభోత్సవ వేదికపై ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతు నిర్వాహకులైన కల్లోజి బ్రదర్స్ నిరుపేద కుటుంబంలో ఎన్నో కష్టాలకోర్చి ఉన్నత లక్ష్యంతో చదువుకొని ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు పొంది తల్లిదండ్రులకు గొప్ప కీర్తి తెచ్చి పెట్టారన్నారు.ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ ఎన్నో వ్యయ ప్రయాసాలకోర్చి స్టేడియాన్ని నిర్మించారని తెలిపారు.గ్రామీణ ప్రాంత యువకుల్లో, క్రీడాకారుల్లో షటిల్ క్రీడ పై ఆసక్తి పెరగడానికి ఇదొక అవకాశం ఉంటుందన్నారు.తద్వారా క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం,భావితరం యువతకు స్ఫూర్తిగా నిలవడం, క్రీడల పట్ల ఆసక్తి గలవారికి మంచి అవకాశం కల్పించారన్నారు.జన్మనిచ్చిన తండ్రి పాపయ్య,తన స్నేహితుడి పేరు రామారావు కలిపి వచ్చేలా పిఆర్ పేరు పెట్టడం,తద్వారా యువతకు తోడ్పాటునందించాలనే స్టేడియం నిర్వాహకుల ఆలోచనా విధానం హర్షించదగ్గ విషయమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం క్రీడలు,క్రీడాకారులను ప్రోత్సహించేందుకు పలు కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు.తన నుంచి అన్ని సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు.అనంతరం ప్రారంభోత్సవ వేడుకకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్,జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి ని శాలువాలతో సత్కరించే మెమొంటోను బహుకరించారు.అనంతరం కల్లోజీ బ్రదర్స్ మాతృమూర్తి శాంతమ్మ ను ఎమ్మెల్యే రాందాస్ నాయక్ శాలువాతో సన్మానించారు.కార్యక్రమానికి హాజరైన బంధుమిత్రులు కల్లోజీ బ్రదర్స్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజే భద్రాద్రి జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్,మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు నున్న రంగారావు,సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు,సిపిఎం మండల కార్యదర్శి యాస నరేష్,ధారావత్ రాంబాబు,వివిధ రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ పోరాటం వల్లే స్వచ్ఛభారత్ డ్రైవర్లకు జీతాలు

**బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్**

**తెలంగాణ ఉద్యమకారులు,పౌర సమాజం చేతుల మీదుగా కామేష్ కు ఘన సన్మానం**



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్ )–** గత నాలుగున్న ఏళ్లుగా కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో విధులు నిర్వహించిన పాల్వంచ స్వచ్ఛభారత్ డ్రైవర్లకు జీతాలు ఇవ్వాలంటూ బీఎస్పీ పార్టీ కొనసాగించిన పోరాటం ఫలితంగానే ప్రభుత్వం వారికి జీతాలు చెల్లించిందని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ స్పష్టం చేశారు.స్వచ్ఛభారత్ డ్రైవర్లకు నెలకు రూ.10,000 ప్రభుత్వం జీతాలు మంజూరు చేయడంతో తెలంగాణ ఉద్యమకారులు,పౌర సమాజం ఆధ్వర్యంలో ఆదివారం పాల్వంచలోని వర్తక సంఘం కార్యాలయంలో కామేష్ ను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ డ్రైవర్లు,హెల్పర్ల జీతాల కోసం బీఎస్పీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేశామని స్పష్టం చేశారు.గత నెల అక్టోబర్ లో స్వచ్ఛభారత్ డ్రైవర్లు,హెల్పర్లతో కలిసి పాల్వంచ మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన దీక్ష చేపట్టినట్లు చెప్పారు.అదే విధంగా గత నెల 15వ తేదీన హైదరాబాద్ సిడిఎంఏ డైరెక్టర్ విపి గౌతమ్ ను స్వయంగా కలిసి పాల్వంచలోని స్వచ్ఛభారత్ డ్రైవర్లు,హెల్పర్లు పడుతున్న ఇబ్బందిని వివరించినట్లు తెలిపారు.గత నెల 18న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను కలిసి వినతి పత్రం అందజేయడంతో పాటు వారు పడుతున్న బాధలను ఆయన దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు.దీర్ఘకాలికంగా కొనసాగుతున్న ఈ సమస్య గురించి స్పందించిన ప్రభుత్వం వారికి జీతాలు మంజూరు చేసిందని అన్నారు.కొత్తగూడెం నియోజకవర్గంలో అనేక సమస్యలు ఉన్నప్పటికీ కనీసం పట్టించుకోవడంలేదని ఆరోపించారు.అనంతరం వక్తులు మాట్లాడుతూ జీతాలు లేకుండా ఇబ్బందులు పడుతున్న స్వచ్ఛ భారత్ డ్రైవర్లు,హెలపర్లకు పోరాటానికి బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,అడ్వకేట్ యెర్రా కామేష్ వెన్నుదన్నుగా నిలిచారని కొనియాడారు.సమస్యల పరిష్కారం కోసం తాము చేపట్టిన ప్రతి ఆందోళన కార్యక్రమానికి బీఎస్పీ పార్టీ తరఫున తన సంపూర్ణ మద్దతు ప్రకటించడమే కాకుండా కామేష్ స్వయంగా ఆందోళనలో పాల్గొన్నారని స్పష్టం చేశారు.సమస్య తీవ్రతను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేశారని కొనియాడారు.బీఎస్పీ పోరాటం వల్లే తాము జీతాలను అందుకున్నామని తెలిపారు.కామేష్ ను సత్కరించిన వారిలో జల్లారపు నాగేశ్వరావు,ఇజ్జగాని రవి గౌడ్,ముత్తయ్య,బొల్లం భాస్కర్,కల్లోజి చంద్రశేఖర్,మురళి కృష్ణ,గోపాలకృష్ణ,ఉదయ్ ప్రదీప్‌లి లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో ఇద్దరు వాచ్ మెన్‌ల మృతి



**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)–** మణుగూరులో విషాదం చోటుచేసుకుంది. గ్రేస్ మిషన్ స్కూల్ ఆధ్వర్యంలో పేద పిల్లల కు విద్య ను అందిస్తూ. వారికి బాయ్స్, గర్ల్స్ సపరేట్ గా హాస్టల్ సదుపాయం ఏర్పాటు చేశారు. రెండు క్యాంపస్ లలో తెగుళ్ల ఉపేందర్, రత్నం ఇద్దరు వాచ్ మెన్స్ పనిచేస్తున్నారు.. హాస్టల్ ముందు భాగనా స్టీల్ పైప్స్ తో జెండాలు ఏర్పాటు చేసారు. అవి పక్కకి వరిగాయని ఇద్దరు కలిసి తెల్లవారుజామున అవి సరి చేస్తున్న సమయంలో పైన ఉన్న విద్యుత్ తెగలకు పైపు తగులుకుని ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న మృతుల బంధువులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఇద్దరు కూడా ఎంతో మంచి వ్యక్తులని ఎటువంటి పనులు ఉన్న అన్ని చక్కగా పూర్తి చేస్తారని హాస్టల్ వార్డెన్ తెలిపారు.

# మోక్షిత నిధి ఫౌండేషన్ చైర్మన్ జన్మదిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరం



వైరాసూర్యమేజర్ న్యూస్::
ఖమ్మం జిల్లా వైరా మండలం లో నిధి యూపీఎస్సీ ఐటీ సాఫ్ట్వేర్ ఇన్స్టిట్యూట్ మరియు మోక్షిత నిధి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ రామోజీ ఉప్పలా చారి జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఆదివారము నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా వైరా ఎస్ ఐ వంశీ కృష్ణ భాగ్యరాజ్ విచ్చేసి అందరికి ఆదర్శవంతంగా రక్త దానం చేసారు. ఇందు నిమిత్తం తను మాట్లాడుతూ రామోజీ ఉప్పలా చారీ వైరా మండలం పరిసర ప్రాంత యువత కు ట్రైనింగ్ ఇస్తూ నిరుద్యోగ నిర్మూలనలో ఎంతో ప్రముఖమైన పాత్ర పోషిస్తున్నారు అని పేర్కొన్నారు. అదే విధముగా ఎంతో మంది పేద యువత కు ఆర్థిక సహాయం చేస్తూ అనేక సంఘ సేవా కార్యక్రమాలు చేస్తున్న చారీ వైరా మండలానికే కాకా తెలుగు జాతి యువతకు ఎంతో స్ఫూర్తిప్రదాత గా నిలిచారు అని కొనియాడారు.మరియు విశిష్ట అతిథిగా ప్రముఖ చిన్నపిల్లల డా. కూరపాటి ప్రదీప్ హాజరయ్యి ఇలాంటి రక్త దాన కార్యక్రమాలు చేయడం ఎంతో మంది తలసేమియా చి న్నారి జీవితాలను కాపాడటంలో చారీ తన జన్మ దిన సందర్భంగా ముందుకు రావడం ఎంతో హర్షనీయం అని పేర్కొన్నారు. చారీ చేస్తున్నసంఘ సేవా మరియు సాఫ్ట్వేర్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ద్వారా నిరుపేద యువత కు ఉద్యోగ అవకాశాలు వచ్చేలా చేయడం యువత కు చారీ గారు ఒక వరం అని అభిప్రాయపడ్డారు.

ఈ మెగా రక్త దాన శిబిరానికి భారీ సంఖ్యలో విద్యార్థులు ఉత్సహంగా పాల్గొని విజయవంతం చేశారు.వారితో పాటు ఫౌం డేషన్ సభ్యులు లక్ష్మణ్, భాస్కర్, శరత్, సతీష్, సురేష్, భాషా, రాకేష్, నరసింహారావు , సాయి కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు. చారీ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి వచ్చిన వారందరికి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ మెగా రక్త దాన శిబిరనికి సహకరించిన వారందరికీ చారీ కృతజ్ఞతలు తెలియజేసారు.

## ముస్లిం సమాజం గర్వపడే విధంగా పనులు చేయాలి

–మంత్రి పొంగులేటి, –సత్తుపల్లి జామే మజీద్ సదర్ షేక్ నాయబ్ రసూల్ ని సన్మానించిన మంత్రి పొంగులేటి.





సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:
ఆదివారం నాడు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాల యంలో ఇటీవల సత్తుపల్లి జామే మజీద్ అధ్యక్షులుగా ఎన్నికైన సదర్ షేక్ నాయబ్ రసూల్ ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన క్యాంపు కార్యాలయంలో అభినందనలు తెలుపుతూ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డి ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయబాబు ఘనంగా సన్మానించడం జరి గింది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ముస్లిం సమాజం గర్వపడే విధంగా పనులు చేయాలని, అదే విధంగా ముస్లిం ల సమస్యలు ఏమన్నా ఉంటే వాటిని పరిష్కరించడానికి తాము మరి యు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా ముందుంటుందని తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మౌలాలి గ్రాండ్, మెట్రో ఏం డి మజీద్ ,షేక్ రఫీ మోనార్క్ మాజీ మజీద్ సదర్, ఆదిల్ షరీఫ్ , యూసుఫ్, షఫీ , లాయర్ భాష, భాష వలి, ఆనాస్ తదితరులు పాల్గొనడం జరిగినది.

## సింగరేణి(కారేపల్లి) గ్రామంలో అయ్యప్ప మండల దీక్ష ప్రారంభం..



సింగరేణి సూర్య మేజర్ న్యూస్
సింగరేణి(కారేపల్లి నవంబర్03) మండల కేంద్రంలోని సింగరేణి గ్రామంలో హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి మండల దీక్ష దారణ సింగరేణిలో ఆదివారం ప్రారంభమైంది.గ్రామంలోని స్థానిక గంగమ్మ తల్లి దేవాలయం సమీపంలో ఇల్లందు సింగరేణి కాలరీస్ సంస్థ నిర్మించిన కమ్యూనిటీ హాల్లో అయ్యప్ప పీఠాన్ని ఏర్పాటు చేశారు.పూజారి నాగసాయి శర్మ గణపతి దేవుడు, సుబ్రహ్మణ్య స్వామి,అయ్యప్ప స్వామి చిత్రపటాలకు ప్రాణప్రతిష్ట పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మాలాదారులకు పలు నియమ సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో గురు స్వాములు పాలిక సార్యయ్య,కేతుమల్ల శ్రీనివాస్,సంగు సాయి,తాటికాయల శ్రీను,పాలిక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా నాటక సమాజాల సమాఖ్య ఎన్నిక



ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్:–
తెలంగాణ నాటక సమాజాల సమస్య రాష్ట్ర కార్యవర్గానికి అనుబంధంగా ఖమ్మం జిల్లా సమాఖ్య ఎన్నికలు ఆదివారం స్థానిక జిల్లా బాలభవన్ లో ఎన్నిక ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్బరాజు సారధ్యంలో జిల్లా నాటక సమాజాల సమాఖ్య అధ్యక్షుడిగా ముల్లంగి గాబ్రియేల్, ప్రధాన కార్యదర్శిగా వనం అప్పాజీ, ముదిగొండ మండలం బాణాపురం గ్రామానికి చెందిన బొడ్డు బొందయ్య ఉపాధ్యక్షులుగా సంయుక్త కార్యదర్శిగా గుడిమెట్ల రామారావు, బూసిరెడ్డి ప్రచార కార్యదర్శిగా వై.రాజేశ్వరరావు కోశాధికారిగా ఖాదర్ బాబు ఇతర కార్యవర్గ సభ్యుల్ని ఎన్నుకున్నారు. సంస్థ గౌరవ అధ్యక్షులుగా కుటుంబ ప్రసాద్ తాటికొండ నరసింహారావు గౌరవ సలహాదారులుగా కంచి దయానంద భూషణ్ ముక్కి భాస్కరరావు హెచ్ఎల్వి ప్రసాద్ బాబు ఎన్నికయ్యారు. ఖమ్మం జిల్లా నాటక కళారంగాన్ని సజీవంగా ఉంచడానికి భావితరాలకు నాటక కలను అందించడానికి సమాఖ్య కృషి చేస్తుందని నూతన కమిటీ తెలియజేసింది.

## హీరో సుమన్ ని కలిసిన కోటగిరి



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....
బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణకు సినీ నటుడు హీరో సుమన్ ముఖ్య అతిథిగా హాజరై శనివారం విగ్రహ ఆవిష్కరణ కావించారు. ఈ సందర్భంగా పెనుబల్లి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు కోటగిరి సుధాకర్ బాబు సినీ నటుడు సుమన్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ కార్యక్రమంలో వంగా గిరిజాపతి, బుక్కా కృష్ణవేణి, నీలాద్రి బాబు, పాల్గొన్నారు.

## ఆ భగవంతుని ఆసిస్సులు ఎల్లప్పుడూ అందరిపై ఉండాలి- ఎమ్మెల్యే మట్ట ...

–సకల జన కార్తీక సమారాధాన కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:
స్థానిక శ్రీ ప్రసన్న గణపతి చారిటేబుల్ ట్రస్ట్ , హిందూ భక్త దార్మిక వారి ఆధ్వర్యంలో " సకల జన కార్తీక సమారాధాన మరియు సామూహిక సత్యనారాయణ వ్రతము " కార్యక్రమం ను ఆదివారం ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ముఖ్య అతిథులుగా పాల్గొని నిర్వాహకులకు, కమిటీ సభ్యులకు, భక్తులకు శుభాకాంక్షలు తెలియజేసి ఆ భగవంతుని ఆసిస్సులు ఎల్లప్పుడూ అందరిపై ఉండాలి అని, ఎల్లప్పుడూ ప్రజలకు, ప్రసన్న గణపతి ట్రస్ట్ వారికీ, హిందూ భక్త దార్మిక మండలి వారికీ మా వంతు సహకారం అందిస్తామని అని తెలియజేసినరు.అనంతరం సత్యనారాయణ స్వామి వ్రతము ను భక్తులు తో కలిసి డాక్టర్ మట్టా దంపతులు చేసినరు .ఈ కార్యక్రమం లో స్వామీజీ,కమిటీ నిర్వాహకులు, సత్తుపల్లి ప్రముఖులు, కాంగ్రెస్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## యువ క్రికెటర్‌కి ఘన సన్మానం



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...
అఖిల భారత యాదవ సంఘం క్రికెటర్ ను ఘనంగా సన్మానించారు. పెనుబల్లి మండలం పాత కుప్పెనకుంట్ల గ్రామానికి చెందిన వర్దిబోయిన యశ్వంత్ కుమార్ గత నెల 25,26 తేదీల లో ఉత్తరప్రదేశ్ లో జరిగిన ఇండియన్ ఫసిఫిర్ స్పోర్ట్స్ ఫెడరేషన్ నిర్వహించిన 7వ ఐపీఎస్ ఫ్ నేషనల్ ఫెడరేషన్ కప్ కు తెలంగాణ ప్రభుత్వం తరుపున నాయకత్వం వహించారు. ఈ క్రికెట్ పోటీలలో యశ్వంత్ కుమార్ ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నాడు. అఖిల భారత యాదవ సంఘం వారు ఖమ్మం యాదవ సంఘం భవనం లో మాజీ డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం యాదవ, వీర్ల వెంకట వర ప్రసాద్ యాదవ, అరుణాధుబాబు యాదవ తదితర యాదవ పెద్దలు సన్మానించారు.ఈ సందర్భంగా క్రికెటర్ యశ్వంత్ మాట్లాడుతూ పెద్దలు దీవెనలు, దాతలు సహకారం తో మరిన్ని పథకాలు సాధిస్తానని అన్నారు.

## డిహెచ్ఎంఓని సత్కరించిన ఐఎన్టీయూసీ యూనియన్



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...
ఖమ్మం జిల్లా డిఎంహెచ్ఓ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ బి. కళావతి భాయి ని ఖమ్మం జిల్లా తెలంగాణ వైద్య, ప్రజా ఆరోగ్య ఉద్యోగుల సంఘం హెచ్ –1 ఐఎన్టియుసి యూనియన్ రాష్ట్ర జిల్లా కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.నాగేశ్వరరావు ఖమ్మం జిల్లా సెక్రెటరీ సందీప్ మహిళ అధ్యక్షురాలు ధనలక్ష్మి , కార్యవర్గ సభ్యులు టీవీ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం పోరాటాల ఫలితంగానే మెస్ చార్జీల పెంపు

## -జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్.

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య చేసిన పోరాటాల ఫలితంగానే తెలంగాణ ప్రభుత్వం దిగివచ్చి రాష్ట్రంలోని హాస్టల్లో, గురుకుల పాఠశాల విద్యార్థుల మెస్ ఛార్జీలను పెంచింది అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ అన్నారు. సత్తుపల్లి లోని స్థానిక నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి నారాయణ వరపు శ్రీనివాస్ మాట్లాడుతూ మెస్ చార్జీలను పెంచుతున్నట్టు కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేశారు .తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీసుకున్న నిర్ణయంతో రాష్ట్రంలోని హాస్టల్, గురుకులల్లో చదువుతున్న 8 లక్షల 50వేల మందికి ప్రయోజనం చేకూరిందని శ్రీనివాస్ పేర్కొన్నారు.అదేవిధంగా రాష్ట్రంలోని 295 బీసీ కాలేజీ హాస్టల్ లో 321 గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులకు సొంత భావనాలు లేవని సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వెంటనే సొంత భవనాలను నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న అనేకమైన విద్యార్థుల సమస్యలను కాంగ్రెస్ పార్టీ తక్షణమే పరిష్కార దిశగా ఆలోచన చేయాలని సూచించారు. అనంతరం సత్తుపల్లి, పెనుబల్లి మండలాల విద్యార్థి సంఘం, సంక్షేమ సంఘం కమిటీలను సంక్షేమ సంఘం నియోజకవర్గం అధ్యక్షులు దుస్సా వెంకటేశ్వర్లు,విద్యార్థి సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నాగ



వసంత్ తో కలిసి జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ నియామక పత్రాలను అందించారు.విద్యార్థి విభాగం సత్తుపల్లి మండల అధ్యక్షుడిగా సురిటి వీర వెంకట సత్యనారాయణ ను, పెనుబల్లి మండలం విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా మొగలిపువ్వు రమేష్ బాబు ను విద్యార్థి సంఘం సత్తుపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఆకూటి సాయి లక్ష్మణ్, విద్యార్థి సంఘం పెనుబల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా స్థానిక శేషగిరిరావు, పెనుబల్లి మండలం విద్యార్థి సంఘం సెక్రటరీగా గోసు రాజేశ్వరరావు, విద్యార్థి సంఘం సత్తుపల్లి సెక్రెటరీగా రంగు సంజయ్ కుమార్, సంక్షేమ సంఘం సత్తుపల్లి టౌన్ సెక్రెటరీగా డీ ఎన్ వి చారి, మహిళా విభాగం సత్తుపల్లి మండల అధ్యక్షులుగా తిగుల్ల లక్ష్మి లను నియమించారు. కార్యక్రమంలో.జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగరబోయిన పుల్లారావు,జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి గుడిద రామకృష్ణ, నియోజకవర్గ గౌరవ సలహాదారులు చిల్లగుండ్ల వెంకటేశ్వరరావు, సత్తుపల్లి మండల అధ్యక్షులు పామర్తి నాగేశ్వరావు,

# సూర్య తండాలో ధరావత్ చిన్నానాయక్ జ్ఞాపకార్థం విగ్రహావిష్కరణ.. వైరా ఎమ్మెల్యే



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణికారేపల్లి నవంబ ర్3)మండల పరిధిలోని సూ ర్యతండా గ్రామంలో సీని యర్ కాంగ్రెస్ నాయకులు దివంగత ధారావత్ చిన్నానాయక్ విగ్రహావిష్కరణ చేసిన ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ ..ప్రేమ ఆప్యాయతలే చిన్న నాయక్కి ఇచ్చే నిజమైన నివాళి అని సూర్య తండ గ్రామానికి చెందిన రైల్వే సబ్ కాంట్రాక్టర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధారావత్ చిన్న నాయక్.గత సంవత్సరం అనారోగ్యంతో మరణించినారు.వారికి జ్ఞాపకార్ధంగా గ్రామంలోని ప్రతి కుటుంబం ప్రతి వ్యక్తి వారిని స్మరించుకుంటూ జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన విగ్రహాన్ని వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ ఆవిష్కరి ంచి నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు తలారి చంద్ర ప్రకాష్,మాజీ జెడ్పిటిసి బానోతు దేవల నాయక్,మాజీ ఎంపీపీ బానోత్ పద్మావతి రాందాస్ నాయక్,పార్టీ జిల్లా నాయకులు రామ్మూర్తి బానోత్,ఇమ్మడి తిరుపతిరావు,గూగులోత్ భీముడు నాయక్,సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు,సొసైటీ డైరెక్టర్లు అడ్డగోడ ఐలయ్య, భానోత్ హీరలాల్,మర్సకట్ల రోశయ్య,మేదరి టోనీ,పేరుపల్లి మాజీ సర్పంచ్ చిన్న గారి సతీమణి,ధరావత్ ఈరి,వారి కుమారుడు తదితరులు పాల్గొన్నారు.

# రైతును అప్పుల ఊబిలో దింపిన కేసీఆర్

## -బుగ్గవాగును వినియోగించుకోని సింగరేణికి మండలానికి సాగునీరు

## -ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి నవంబర్03)తెలంగాణ రైతులను రుణమాఫీ పేరుతో అప్పుల ఊబిలో దింపిందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ,విమర్శించారు.ఆదివారం సింగరేణి మండలం కారేపల్లి క్రాస్‌రోడ్‌లో ఏరా ్పటు చేసిన విశ్వనాధపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వైరా ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈసందర్భంగా సోసైటీ చ్కెర్మన్ దుగ్గినేని శ్రీని వాసరావు అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. .రూ.లక్ష రుణమాఫీ పై కేసీఆర్ మాయ మాటలు చెప్పిండని,రూ.లక్ష ఒకేసారి మాఫీ చేసి ఉంటే బ్యాంకులో రైతు ఖాతాలు యాక్టివేషన్ అయి ఉంది లబ్ధిపొందేవారన్నారు.నాల్గు దఫాల వారిగా రైతులకు మాఫీ అంటూ వడ్డీలకు వడ్డీలు పడి మొండి బకాయిలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులతో పాటు ప్రభుత్వంపై రూ.7వేల కోట్లు పెట్టిందని దానిని కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. రాహుల్‌గాంధీ, సోనియాగాంధీ ఇచ్చిన 6 గ్యారంటీల హామీల అమలుచేస్తుందన్నారు.ఉచిత బస్, ఉచిత విద్యుత్,గ్యాస్ కు రూ.500, రైతుపండిరచిన ధాన్యంకు రూ.500 బోనస్,రూణమాఫీ ఇప్పటికే అమలు చేసిందన్నారు.అభివృద్ధి, సంక్షేవ ాన్ని సమతూకంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకపోతుంద న్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సాగు అందిస్తానని సీతారామ ప్రాజెక్టుకు రూ.8వేల కోట్లు ఖర్చు చేసిన టీఆర్ఎస్ ప్రభుత్వం దానిని పడువపెట్టి చుక్కనీరు అందించలేదన్నారు.వృద్ధాగా ఉన్న జలాలను కాంగ్రెస్ ప్రభు త్వం సద్వినియోగం చేసి నీటి వైరా చెరువు నీరు రప్పించిందన్నారు.స ింగరేణి మండలానికి సాగు నీరు అందించటానికి అన్ని వనరులను



వినియోగిస్తానని, సీతారామ ప్రాజెక్టు బుగ్గవాగు ను వినియోగించుకోని సాగునీరు అందేలా చేస్తానని హామీ ఇచ్చారు.డిస్టిబ్యూటర్ ద్వారా జూలూరుపాడు పాపకోల్లు, ప్రాంతంలో టన్నెల్ ఏర్పాటు చేసి నీటిని సింగరేణి మండలానికి వచ్చే ఏర్పాటు ప్రారంభమైందన్నారు. ఈకార్యక్ర మంలో స్పెషల్ ఆఫీసర్ కే.నవీన్‌బాబు,ఎంపీడీవో సురేందర్,తహసీల్ధార్ సంపత్‌కుమార్, ఏవో అశోక్‌కుమార్,సోసైటీ డ్కెరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరాలాల్, మర్సకట్ల రోషయ్య,కొత్తూరి రామారావు, డేగల ఉపేందర్ కాంగ్రెస్ నాయకులు బానోత్ రాంమ్మూర్తి,తలారి చంద్రప్ర కాష్, పగడాల మంజుల, ఇమ్మడి తిరుపతిరావు,మేదరి వీరప్రతాఫ్, నర్సి ంగ్ శ్రీనివాసరావు,అలోత్ ఈశ్వరినందరాజ్,బానోత్ దేవ్లా, గుగులోత్ భీముడు,తోటకూరి రాంబాబు, దారావత్ భద్రునాయక్, సొందు,బోడా సెట్రాం,ఎండీ.యాకూబ్, వాంకుడోత్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ స్టిక్కర్

## - మధిర మండల, పట్టణంలో కులగణనను ప్రారంభించిన అధికారులు

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**





రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న కుల గణనకు రంగం సిద్ధమైంది. ఈ నెల 6 నుంచి రాష్ట్రంలో సామా జిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వేను నిర్వ హించేందుకు అధికార యంత్రా ంగం సరంజామాతో సన్నద్ధ మవుతోంది. ఇందులో భాగంగా మధిర తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు, ఎంపీడీవో వెంకటే శ్వర్లు, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ మధిర పట్టణ, మండలంలో ఇళ్ల వివరాలను సేకరిస్తున్నారు. ఆ ఇళ్ల వివరాలను బ్లాక్‌ల వారీగా విభజించి అసలు గ్రామంలో, వార్డులో ఎన్ని ఇళ్లు ఉన్నాయనే వివరాలను సేకరించి వెంటనే ఆ ఇంటికి కులగణనకు సంబంధించి స్టిక్కర్‌ను అంటిస్తున్నారు.ఇంటిపై స్టిక్కర్ ఉందంటే కులగణన ఫారమ్‌లో వివరాలు నమోదు చేయాలని అర్థం. ఒక్కో ఎన్యుమరేటర్ 150 నుంచి 175ఇళ్లలో సర్వే చేసేలా ప్రణాళికలు రూపొ ందిస్తున్నారు. ఒక వేళ ఒక బ్లాక్‌లో 175కంటే ఎక్కువ ఇళ్లు ఉంటే.. అదనంగా మరో ఎన్యుమరేటర్‌ను కేటాయించేందుకు కసరత్తు చేస్తున్నారు. ఒక ప్రశ్నావళి ఫామ్‌ను నింపేందుకు సగటున 30-40నిమిషాలు పడుతుందని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి. కులగణనలో భాగంగా ఎన్యుమరేటర్లు ఎప్పుడు ఏ గ్రామం లేదా వార్డుకు వస్తారనే వివరాలను ముందుగానే సామాజిక మాధ్యమాలు, డప్పు చాటింపుల ద్వారా ప్రజలకు తెలియజేయనున్నారు. కాగా, కులగణనలో ప్రాథమిక పాఠశాలల్లో పని చేస్తున్న టీచర్లను ఈ కార్యక్రమానికి ఉపయోగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఉదయం పాఠశాలలను కొనసాగిస్తూ, మధ్యాహ్నం తర్వాత కులగణనలో ఉపాధ్యాయులు పాల్గొనే విధంగా ప్రణాళిక రూపొందించారు.

# నూతన వధూవరులు గోపి - మాధవి లను ఆశీర్వదించిన

## -జిల్లా బిసి సెల్ ఉపాధ్యక్షుడు బోయిన వేణు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండల పరిధిలోని రాయగూడెం గ్రామంలో బోయిన బ్రహ్మయ్య - సుశీల దంపతుల కుమారుడు గోపి - మాధవి వివాహానికి హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు బోయిన వేణు.నూతన వధూవరులు దాంపత్య జీవితంలో అన్యోన్యంగా జీవించాలని ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షుడు బోయిన రేణుక రావు, మండల యూత్ కాంగ్రెస్ నాయకుడు నంబూరి నరేష్,తీగ శ్రీను,డేగల వేణు,తోట రామ బ్రహ్మం, వెన్న పోయిన బ్రహ్మం,తేనే ఉపేందర్,లక్కం వెంకటేష్, గోపి,గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ విద్యార్థికి ఆర్థిక చేయూత



**వైరా టౌన్ సూర్య న్యూస్ (నవంబర్03)**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి ఏడవ వ వార్డుకు చెందిన మత్స్యకారుడు కాండ్ర కాంతారావు కుమారుడు కిరణ్ కి ఈ సంవత్సరం మెడికల్ లో ర్యాంకు సాధించి కరీంనగర్ ప్రతిమ వైద్య ప్రైవేటు కళాశాలలో ఎంబిబిఎస్ ఫ్రీ సీటు సాధించాడు.మత్స్యకారుల కుటుంబం నుంచి ఎంబిబిఎస్ ఫ్రీ సీటు సాధించడంతో మత్స్యకారులందరూ సంతోషంగా వైరా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ చేతుల మీదుగా కిరణ్ కి పదివేలు ఆర్థిక సాయం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిరణ్ మంచిగా చదువుకొని డాక్టర్ పట్టా తీసుకొని పేద ప్రజలకు మరెన్నో సేవలు చేయాలని ఆకాంక్షిస్తూ కిరణ్ ని అభినందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో షేక్ రహీం, పోటు మధు, షేక్ సైదులు షేక్ కుదాన్,షేక్ బాషా,సైదా ఖాన్,షేక్ సలీం,అంబటిపూడి భూషణం, కాండ్ర రాము షేక్ అక్బర్, షేక్ అజీమ్, షేక్ రహీం, షేక్ కాజా,షేక్ సైదులు,కాండ్ర కాంతారావు పాల్గొన్నారు.

# 7 క్వింటాల రేషన్ బియ్యం పట్టివేత

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**

మండల పరిధిలోని మల్లారం గ్రామంలో 7 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు తల్లాడ రెవిన్యూ గిర్ధావర్ భాస్కర్ తెలిపారు. స్థానిక తహసీల్దార్ వనిజకు అజ్ఞాత వ్యక్తి ఇచ్చిన సమాచారం మేరకు మల్లారం గ్రామంలోని రాచబంటి కుమారి ఇంట్లో 7 క్వింటాల రేషన్ బియ్యాన్ని గుర్తించామన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గంగాదేవి పాడు గ్రామానికి చెందిన రేగళ్ల శ్రీను అనే వ్యక్తి తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారుల నుంచి నుండి రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి మల్లారం గ్రామంలోని కుమారింట్లో నిలువ చేశాడని, తాహాసిల్దార్ ఆదేశాలతో వాటిని సీజ్ చేసి,6 ఏ కేసు నమోదు చేసి,సీజ్ చేసిన బియ్యాన్ని రేషన్ డీలర్కు అప్పగించడం జరిగిందని భాస్కర్ తెలిపారు.

# దేశంలో సంపదతో పాటు పేదరికం పెరుగుదల

**-మానవాభివృద్ధి సూచీలో పడిపోతున్న స్థానం**

**-సామ్రాజ్యవాద వ్యతిరేక దేశాల ఐక్యత శుభ పరిణామం**

**-ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ విఫలం**

**-కాంగ్రెస్ పై అసంతృప్తి వ్యతిరేకంగా మారుతోంది**

**-సీపీఐ (ఎం) ఖమ్మం టూటౌన్ కమిటీ 8వ మహాసభల్లో జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**



**ఖమ్మం, (సూర్య బ్యూరో):**

దేశంలో సంపదతో పాటు పేదరికం పెరుగుతోందని సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. మోడీ ప్రభుత్వ హయాంలో దేశంలోని సంపద కొద్ది మంది చేతుల్లోనే కేంద్రీకృతం అవుతుందని అన్నారు. మానవాభివృద్ధి సూచీలో భారతదేశం స్థానం నానాటికి పడిపోతుందని తెలిపారు. స్థానిక మంచికంటి మీటింగ్ హాలు లో ఆదివారం ఏర్పాటుచేసిన సీపీఐ (ఎం) ఖమ్మం టూ టౌన్ కమిటీ 8వ మహాసభల్లో నున్నా ముఖ్యోపన్యాసం చేశారు. అమెరికా సామ్రాజ్యవాద కుట్రపూరిత చర్యలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. సోషలిస్ట్ దేశంగా ఉన్న క్యూబా పై ఆంక్షలు ఎత్తివేయాలని ఐక్యరాజ్యసమితి సూచి స్తున్నా అమెరికా పెడచెవిన పెడుతోందన్నారు. అమెరికా ప్రయోజనం కోసం చైనా వ్యతిరేక వైఖరిని మోడీ ప్రభుత్వం అనుసరిస్తోందన్నారు. అమెరికా డాలర్ కు దీటుగా బ్రిక్స్ దేశాల కూటమి ప్రత్యేక కరెన్సీని రూపొందిస్తున్నట్లు చెప్పారు. సామ్రాజ్యవాద వ్యతిరేక కూటములు ఏకమవుతుండడం శుభపరిణామంగా పేర్కొన్నారు. మోడీ చెబుతున్నట్టగా అభివృద్ధి రేటు బాగా ఉంటే మానవాభివృద్ధి ఎందుకు జరగట్లేదని ప్రశ్నించారు. మోడీకి ముందు ఆకలి సూచీలో ప్రపంచంలోనే 127 దేశాల్లో 55 స్థానాల్లో ఉన్న దేశం ఇప్పుడు 105వ స్థానానికి ఎందుకు పడిపోయిందని నిలదీశారు. భారతదేశంలో సంపదతో పాటు పేదరికం కూడా పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సంపదనంతా ప్రధాని నరేంద్ర మోడీ కొద్ది మంది చేతుల్లో పెడుతున్నారని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని లేకుండా చేసి, రాజ్యాంగ హక్కులను హరించి మనవాదమును ముందుకు తీసుకొచ్చే మోడీ ప్రభుత్వ చర్యలను ఖండించాలని పిలుపునిచ్చారు. మైనారిటీలను లక్ష్యంగా చేసుకొని వారికి వ్యతిరేక చట్టాలను రూపొందిస్తున్నారని, మెజారిటీ హిందువులకు మైనారిటీలకు మధ్య ఘర్షణలు సృష్టిస్తున్నారని తెలిపారు. దేశంలో మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా లౌకిక శక్తులు బలపడుతున్నాయని చెప్పారు. మొన్నటి పార్లమెంటు ఎన్నికల్లో 400 సీట్లు సాధిస్తాం అన్న బిజెపి, గతంలో ఉన్న 303 ఎంపీ స్థానాలను కూడా కోల్పోయి 246 సీట్లకు పరిమితమైన విషయాన్ని గుర్తు చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ విధానాల వల్ల రాష్ట్రంలో బిజెపి బలపడుతోందని తెలిపారు. ఇచ్చిన హామీలను నిలుపుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమవుతోందని చెప్పారు. అవకాశం ఉంటే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలదోసి బిజెపి అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఆరు



గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మినహా మరే పథకం సక్రమంగా అమలు కావడం లేదని చెప్పారు. ఇంటిలిజెన్స్ రిపోర్టుల్లో సైతం కాంగ్రె స్ పై మొన్నటి వరకు అసంతృప్తిగా ఉన్న ప్రజానీకం వ్యతిరేకంగా మారు తోందని తెలిపారు. ఆరు గ్యారెంటీలలో ఆసరా పింఛన్లు, ఆడపడుచ ులకు రూ.2,500 భృతి, రైతు భరోసా, రైతు రుణమాఫీ తదితర పథకాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తుందని చెప్పారు. బీఆర్ఎస్ అణచివేత ధోరణితో అధికారాన్ని కోల్పోయిందని, హామీల అమలులో కాంగ్రెస్ నిర్లక్ష్యం వహిస్తే బీఆర్ఎస్ కు పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. హామీల అమలులో నిర్లక్ష్యంపై పోరాటాలే శరణ్యమని ప్రజానీకం భావిస్తున్న తరుణంలో కమ్యూనిస్టు పార్టీలు మరింత కీలకంగా వ్యవహరించాలని సూచించారు. గెలిచే పార్టీకే ఓటు వేసే సంప్రదాయం మొదలైందని, డబ్బులకు ఓట్లు అమ్ముకునే పరిస్థితి కమ్యూనిస్టులకు ఉండవద్దని హితవు పలికారు. ప్రజాస్వామ్య యుతంగా నడుస్తున్న పార్టీ సీపీఐ (ఎం) అని పునరుద్ఘాటించారు. 'విజన్ 2020, వై నాట్ 175, సారు 'కారు' 16 ' అంటూ విర్రవీగిన పార్టీలు ఇప్పుడు ఏమయ్యాయి అని ప్రశ్నించారు. మన దేశంలో మోడీ ప్రభుత్వం అను సరిస్తున్న విధానాలనే శ్రీలంకలో అక్కడ అధికార పార్టీ అనుసరించిన ఫలితంగానే ఆ దేశస్తులు కమ్యూనిస్టు పార్టీకి పట్టం కట్టినట్లు వివరించారు. దోపిడీని కూలదోసి సమ సమాజ స్థాపనే కమ్యూనిస్టుల లక్ష్యమన్నారు. మచ్చా సూర్యం అధ్యక్షతన జరిగిన పార్టీ టూ టౌన్ కమిటీ మహాసభల్లో కార్యదర్శి బోడపట్ల సుదర్శన్ నివేదిక సమర్పించారు. తిరిగి పార్టీ టూ కార్యదర్శి గా బోడపట్ల సుదర్శన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో ఐలూ రాష్ట్ర కార్యదర్శి కొల్లి సత్యనారాయణ, సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్ర శ్రీకాంత్, వై. విక్రమ్, కళ్యాణం వెంకటేశ్వరరావు, బి.వి.కే. ట్రస్ట్ మేనేజర్ వై శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, జబ్బర్ ,నవీన్ రెడ్డి, ఝాన్సీ, తిరుపతిరావు , మెరుగు సత్యనారాయణ, మనోహర్, ఆర్ ప్రకాష్ , త్రీ టౌన్ సెక్రటరీ బి శ్రీనువాసురావు, అర్బన్ సెక్రటరీ ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# గురుదక్షిణ ఫౌండేషన్‌లో ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి పర్యటన

**- చేకూరి కాశయ్య, ఎస్వీ నారాయణ విగ్రహాల ఆవిష్కరణ**



**ఖమ్మం రూరల్: సూర్య మేజర్ న్యూస్:**

కరుణగిరి ప్రాంతంలోని గురుదక్షిణ ఫౌండేషన్ లో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి ఆదివారం పర్యటించారు. గురు దక్షిణ ఫౌండేషన్ మాజీ అధ్యక్షులు చేకూరి కాశయ్య విగ్రహంతో పాటు ఎస్వీ నారాయణ విగ్రహాన్ని ఎంపీ ఆవిష్కరించారు. డిజిటల్ గ్రంథాలయం, కుట్టు శిక్షణ కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యాభివృద్ధికి, ప్రతిష్టాత్మక గురుదక్షిణ ఫౌండేషన్ కార్యకలాపాలను విస్తరించడంలో చేకూరి కాశయ్య చేసిన సేవలు మరువలేనివని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, సిపిఐ నేత భాగం హేమంతరావు తదితరులు పాల్గొన్నారు.



# నాగులవంచలో నేషనల్ బ్యాంకుకు కృషి

**- ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో నేషనల్ బ్యాంక్ ఐన ఎస్బిఐ ఏర్పాటుకు కృషి చేస్తానని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం నాగులవంచ గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య ఎంపీ ని కలిసి నాగులవంచ లో నేషనల్ బ్యాంక్ లేకపోవడం వలన చాలా ఇబ్బందిగా ఉందని,అనేక గ్రామాలకు కూడలి అయిన నాగులవంచలో బ్యాంక్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎంపీ ఆర్ ఆర్ ఆర్ ఆయా గ్రామాల ప్రజలకు, రైతులకు ఇబ్బంది లేకుండా బ్యాంక్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# ఉద్యోగుల సహకారంతోనే రాష్ట్ర అభివృద్ధి.....

**-రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, -ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు**

**-రాబోయే మార్చి తరువాత ఆర్థికపరమైన సమస్యల పరిష్కారానికి కృషి**

**-టి.జి.ఈ.జే.ఏ.సి ఆధ్వర్యంలో నిర్వహించిన సకల ఉద్యోగుల కార్తీక మాస వన సమారాధన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు**




















**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఉద్యోగులు సహకరిస్తేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవు తుందని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు అన్నారు. ఆదివారం గొల్లగూడెం రోడ్డులోని చెరుకూరి వారి మామిడి తోటలో తెలంగాణ ఉద్యోగులు, గెజిటెడ్ ఆఫీసర్స్, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్స్ (టి.జి.ఈ.జే.ఏ.సి.) ఆధ్వర్యంలో నిర్వహించిన సకల ఉద్యోగుల కార్తీక మాస వన సమారాధన, ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు ఆత్మీయ అతిథులుగా హాజరు కాగా, ఉద్యోగుల ఐకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాస రావు, చైర్మన్ మారం జగదీశ్వర్ లు ఆత్మీయ అతిథులకు శాలువాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, ఉద్యోగులు కోరుకున్న మార్పు ప్రకారం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా ముఖ్యమంత్రి ధైర్యం చేసి ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. బ్యాలెట్ పేపర్ లలో ప్రభుత్వ ఉద్యోగులు స్పష్టమైన తీర్పు ఇచ్చారని, ప్రజల అవసరాలు గమనించే ఉద్యోగులు ఇచ్చిన తీర్పుగా ఇది భావిస్తామని, ప్రజల కష్టాలను తీర్చగలిగేది ఉద్యోగులు మాత్రమేనని అన్నారు. ప్రజలు తమకు జరిగే మంచిలో అధికారుల, ఉద్యోగుల పేర్లు శాశ్వతంగా గుర్తు పెట్టుకుంటారని మంత్రి తెలిపారు. ఉద్యోగుల కష్టాన్ని, త్యాగాలను ప్రభుత్వం గుర్తిస్తుందని అన్నారు. 40 సంవత్సరాలుగా తన హయాంలో పనిచేసిన అధికారుల కారణంగానే ప్రజలు తనను గుర్తు పెట్టుకున్నారని, రోడ్డు వేసిన, నీటిపారుదల పనులు జరిగిన, అభివృద్ధి కార్యక్రమాల్లో ఉద్యోగుల శ్రమ ఉందని అన్నారు. గత ప్రభుత్వ కాలంలో ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడ్డారని, పూర్వ వైభవం తీసుకుని రావడంలో ఉద్యోగులు దృష్టి సారించాలని అన్నారు. ఉద్యోగులకు రావాల్సిన ప్రతి అంశాన్ని అందించడం ప్రభుత్వ బాధ్యతని, బాకీలను దశల వారీగా చెల్లిస్తూ ఉద్యోగులకు న్యాయం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు ఉద్యోగులకు తెలుసని, పేద ప్రజలు, రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూనే ఉద్యోగులు నిజాయితీగా పని చేసే శక్తిని ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. కార్యక్రమంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, ప్రత్యేక రాష్ట్ర సాధనలో 204 ఉద్యోగ సంఘాలు ఏకధాటిగా పోరాటం చేశాయని, వీరి పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. మార్పు కావాలని ఇందిరమ్మ రాజ్యం రావాలని ఉద్యోగుల కోరడంతో నేడు ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఏ ఉద్యోగి, మహిళా, రైతు, జర్నలిస్టులు వారి అభిప్రాయాన్ని స్వేచ్ఛగా తెలిపే అవకాశం లేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు అవుతుందని, ఉద్యోగులకు భరోసా కల్పించడమే కాకుండా ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నామని అన్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో దుబారాలు చేయకుండా జాగ్రత్తగా ఖర్చు చేస్తూ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఉద్యోగస్తులకు సకాలంలో జీతాలు చెల్లించడంతో పాటు గత ప్రభుత్వం పెండింగ్ లో ఉంచిన డీఏలను క్రమ పద్ధతిలో మంజూరు చేస్తామని అన్నారు. రాష్ట్రంలోని ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సీఎం చర్చించారని, ఆర్థికేతర ఇబ్బందులను వచ్చే మార్చి లోపల పూర్తి చేస్తామని అన్నారు. రాబో యే ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి ఉద్యోగులు సంతృప్తి చెందే విధంగా, వారి ముఖంలో చిరునవ్వు వచ్చే విధంగా నిర్ణయాలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులేని సమస్యలను ఈ సంవత్సరం క్యాలెండర్ మారే లోపల పరిష్కరించే బాధ్యత తాను తీసుకుంటానని అన్నారు. గత ప్రభుత్వాలు ఖమ్మం జిల్లాను అశ్రద్ధ చేసిందని, ప్రస్తుత ప్రభుత్వంలో ఖమ్మం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఆనాటి ప్రభుత్వంలో ఉద్యోగులకు స్వేచ్ఛ, గౌరవం లేదని, అనేక ఇబ్బందులు పెట్టారని మంత్రి గుర్తు చేశారు. గతంలో టీచర్ల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించిందని, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం పారదర్శకంగా టీచర్లకు బదిలీలు, పదోన్నతులు కల్పించిందని మంత్రి తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ఏ ఉద్యోగిని ఎటువంటి ఇబ్బందులకు పెట్టదని తెలిపారు. కొంతమంది ప్రశాంత వాతావరణం పాడు చేసే విధంగా అపోహలు సృష్టిస్తున్నారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల ఖాళీలను భర్తీ చేస్తూ ఉద్యోగులపై భారం తగ్గిస్తున్నామని అన్నారు. ఉద్యోగుల ఐకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాస రావు మాట్లాడుతూ, గత 10 నెలల కాలంలో నిర్బంధ ప్రభుత్వం పోయి ప్రజాస్వామ్య ప్రభుత్వం వచ్చాక మన హక్కుల గురించి ప్రశ్నించే స్వేచ్ఛ మనకు లభించిందని, సీఎం మన సమస్యల పరిష్కారం కోసం మనతో సుదీర్ఘంగా చర్చించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చారని అన్నారు. గత పది సంవత్సరాలలో ఉద్యోగుల జేఏసీ లేదని, సర్వీస్ రూల్స్ లేవని , ప్రశ్నిస్తే ప్రతిబంధకాలు, క్రిమినల్ కేసులు నమోదు చేశారని అన్నారు. రాబోయే మార్చి తర్వాత ఆర్థికపరమైన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చారని, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆధ్వర్యంలో క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేశారని, దీపావళి తర్వాత ఆర్థికేతర సమస్యలు పరిష్కరించడంతో పాటు పెండింగ్ లో ఉన్న బకాయిలు చెల్లించాలని సీఎం ఆదేశించారని తెలిపారు. రైతులు, మహిళలతో పాటుగా ఉద్యోగులు కూడా ప్రభుత్వానికి ప్రాధాన్యమేనని సీఎం తెలిపారని, ప్రతి ఒక్కరితో చర్చించి ఇచ్చిన మాటలు అమలు చేస్తామని అన్నారు. ఉద్యోగుల ఐకాస రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ మాట్లాడుతూ, తెలంగాణ రావడానికి ఖమ్మం జిల్లా చైతన్యం కారణమని అన్నారు. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ ఉద్యోగ సంఘాల నాయకులతో చర్చించి సమస్యల పరిష్కారానికి సీఎం ముందుకు వచ్చారని అన్నారు. ఉద్యోసమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ కు కృతజ్ఞతలు తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణతో పాటు ఆర్కెస్ట్రా, చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను విశిష్టంగా అలరించాయి. జిల్లాలో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న అన్నం శ్రీనివాస రావును, వనజీవి రామయ్యల ను, సీనియర్ సిటిజన్ రిటైర్డ్ ఉద్యోగులను ఉద్యోగ సంఘాల తరపున ఉద్యోగుల ఐకాస రాష్ట్ర చైర్మన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహా యం రఘురాం రెడ్డి, శాసనమండలి సభ్యులు ఏ. నర్సిరెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్, ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, టీజీఓ జిల్లా అధ్యక్షులు కస్తాల సత్య నారాయణ, టి.జి. ఓ. జిల్లా ప్రధాన కార్యదర్శి మోదుగు వేదాద్రి, టి.జి.హెచ్.డబ్ల్యు.ఓ. జిల్లా అధ్యక్షులు కోటిపాక రుక్మారావు, దేవరకొండ సైదులు, నాగిరెడ్డి, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, ఉద్యో గులు, ఉద్యోగుల కుటుంబ సభ్యులు, పెన్షనర్స్, సీనియర్ సిటిజన్స్, పాల్గొన్నారు.

సూర్య
సోమవారం 04 నవంబర్ 2024

# బీసీ కమిషన్ ముందు మన వాదనలను వినిపిద్దాం

## -జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

బి.సి కమిషన్ ఎదుట మన సమస్యలు వినిపించాలని జాతీయ బి. సి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్ పిలుపునిచ్చారు.ఖమ్మంలోని జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాడేపల్లి కృష్ణమాచారి తో కలిసి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో ఈ నెల 5 న బీసీ కమిషన్ ముందు ఉంచవలసిన అంశాలపై చర్చించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈనెల 5న బీసీ కమిషన్ చైర్మన్ మరియు సభ్యులు ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా ఖమ్మం కలెక్టరేట్ లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు సమావేశాన్ని నిర్వహిస్తారని ఈ సమావేశాని జిల్లాలో ఉన్న బీసీ కులాల అన్నదమ్ములు, మేధావులు సద్వినియోగం చేసుకొని దశాబ్దాలుగా సామాజికంగా ఆర్థికంగా, విద్యాపరంగా, ఉపాధి రాజకీయ రంగాల్లో బీసీ వర్గాలకు జరుగుతున్నటువంటి అన్యాయాలపై పెద్ద ఎత్తున మన వాదనలను వినిపించాలని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున బీసీ రాజకీయ, ఉద్యోగ, మేధావి వర్గం తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగన బోయిన పుల్లారావు ఖమ్మం జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు సుగుణ జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల శ్రీనివాస్ ఖమ్మం నగర అధ్యక్షులు గద్దె వెంకట్రామయ్య, టౌన్ ప్రధాన కార్యదర్శి కేతన బోయిన నాగేశ్వరరావు, పామర్తి నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావుతో పాటుగా వివిధ సంఘాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్) నిరు పేదలకు వరం

## -వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ సీతారాములు

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



నిరుపేదలకు ముఖ్య మంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్) వరం లాంటిదని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...నిరుపేదలకు అండగా సీఎంఆర్ఎఫ్ నిలుస్తుందని అన్నారు. మంత్రి శ్రీనివాసరెడ్డి చోరవ తో అనేక మందికి చెక్కులను అందించినట్లు పేర్కొన్నారు.తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని అన్నారు. రైతుల కోసం సీసీఐ, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఏ ఒక్కరూ కూడ ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నటు తెలిపారు.సంక్షేమ పథకాలు గురించి ప్రతీఇంటింటా తిరిగి ప్రచారం చేయాలని సూచించారు.ప్రజల కాలంలో అధికారంలో ఉండి చేయలేని టిఆర్ఎస్ ప్రభుత్వం ఉండగానే ప్రజలు గుర్తొస్తున్నారా అని ప్రశ్నించారు.వారి విమర్శలు ప్రజలు విశ్వసించడం లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కుక్కల హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు వరద బాధితులకు స్లీపింగ్ కిట్స్ పంపిణీ

## చేసిన విహే వ్యవస్థాపకులు దేవకి వాసుదేవరావు





ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

రామకృష్ణా విద్యాలయంలో మున్నేరు వరద బాధితులకు అభయ ఫౌండేషన్ , విహే, దేవకి ఫౌండేషన్ ల ఆధ్వర్యంలో విహే వ్యవస్థాప కులు బిజెపి 2019 ఎంపీ అభ్యర్థి దేవకి వాసుదేవరావు చేతుల మీదుగా స్లీపింగ్ కిట్లను (6ఐ6 ఫ్లోర్ మ్యాట్ , రెండు దిండ్లు, కవర్లు , రెండు దుప్పట్లు ) పంపిణీ చేశారు.సుమారు వెయ్యి మందికి ఒక్కోదానికి వెయ్యి రూపాయలు విలువచేసే స్లీపింగ్ కిట్లను పంపిణీ చేశారు . గతంలోనూ మున్నేరు వరద బాధితులకు బియ్యం , నిత్యవసర , స్టీల్ సామాగ్రిని దేవకీ వాసుదేవరావు పంపిణీ చేశారు.ఇప్పటివరకు మున్నేరు వరద బాధితులకు సుమారు 70 లక్షలు విలువ గల నిత్యవసర సరుకులు పంపిణీ చేసినట్లు దేవకీ వాసుదేవరావు తెలిపారు.గతంలోఎన్నడూ లేని విధంగా ఖమ్మం నగరానికి వరదలు రావడానికి రాష్ట్ర ప్రభుత్వం తప్పు ఎంతైనా ఉందని , ప్రకాష్ నగర్ వద్ద బ్రిడ్జి ముందు చెక్ డ్యాం ఏర్పాటు కారణంగానే వరదలు సంభవించాయనీ విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం వరద బాధితులకు 16000 ఇచ్చి పులిహోర ప్యాకెట్లు పంచి చేతులు దులుపుకోవడం కాదు...రాజకీయాలకు అతీతంగా ఖమ్మం నగరంలోని ట్యాంక్ బండ్ లోకి నీరు వచ్చి తూము ద్వారా బయటకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని కోరారు . వచ్చే వర్షా కాలం లోగా ఖమ్మం నగర ప్రజలకు వరద ప్రభావం లేకుండా చేయాలని డిమాండ్ చేశారు. దాతల సహకారంతో వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో మా వంత ుగా వరద బాధితులకు సహాయం అందించడం జరిగిందన్నారు. మానవసేవే మాధవసేవ అని అన్నారు . పెద్దలు సాటివారు ఆపదలో ఉంటే ఆదుకోవాలనే ఆలోచనతో సంస్థ ద్వారా దాతల సహాయంతో వరద బాధితులకు సహాయం అందించడం చాలా సంతోషంగా ఉందని,కష్ట కాలంలో ఉన్న వారందరికీ మా సంస్థ ఎల్లప్పుడూ అండగా ఉండి తోచిన సహాయం అందిస్తుందన్నారు.గ్రామీణ నిరుపేద యువతకు తోడుగా వారి బతుకులు వెలుగులు నింపడం కోసం మా సంస్థ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని ,గ్రామీణ నిరుపేద యువత తమకు తాను సొంతంగా ఉపాధి కల్పించుకొని తమ కాళ్ళ మీద తాము నిలబడే విధంగా తయారుచేసి మానవతా విలువలను పెంపొందించి సాటి మనిషికి సహాయపడే గుణాన్ని అందించి మంచి సమాజాన్ని నిర్మించడం అనేది ఈ సంస్థ ఉద్దేశ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు వనమా వేణుగోపాలరావు , విహే సెక్రటరీ చంద్రశేఖర్ , జయంత్ పటేల్ , కేశవ్లాల్ పటేల్ , బిజెపి నాయకులు భద్రం , కొణతం లక్ష్మీనారాయణ విఐహెచ్ఈ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ చైతన్యం పై అవగాహన కలిగి ఉండాలి

## -పారా లీగల్ వాలంటీర్ యం.నాగమణి



నేలకొండపల్లిసూర్య మేజర్ న్యూస్

న్యాయ చైతన్యం పై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పారా లీగల్ వాలంటీర్ యం.నాగమణి సూచించారు.మండలం లోని గొల్లపాడు లో జిల్లా న్యా సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత న్యాయ సహాయం పై ఆదివారం అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ...జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ సలహాలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పేద బలహీనవర్గాల వారికి ఉచిత న్యాయ సహాయాన్ని అందించనున్నట్లు తెలిపారు. ఎస్సీ,ఎస్టీలకు చెందిన వారికి,మానవ అక్రమ రవాణా బాధితులు, స్త్రీలు,పిల్లలు, మతిస్థిమితం తేలివారు. అవిటివారికి సామూహిక విపత్తు,హింసకాండ,కుల వైశ్యామ్యాలు, అతివృష్టి అనావృష్టి భూకంపాలు పారిశ్రామిక విపత్తులు వంటి విపత్తులలో చిక్కుకున్న వారికి న్యాయ సహాయం అందించినట్లు తెలిపారు.ఉచిత న్యాయ సహాయం పొందటానికి అర్హత కలిగిన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించాలని సూచించారు. పిల్లల అక్రమ రవాణా చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.భవన నిర్మాణ కార్మికులు కార్డులను చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పలువురు పారావాలంటే బి సుశీల ఎండి శాంతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు వృద్ధుడు సజీవ దహనం...!

## -బీడి వెలిగించేందుకు లైటర్ వెలిగించిన సమయంలో ప్రమాదం

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



ప్రమాదవశాత్తు వృద్ధుడు సజీవ దహనమయ్యాడు... స్థానికులు,కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలం లోని చెన్నారం గ్రామానికి చెందిన పగడాల నాగయ్య (88) అనే వృద్ధుడు మంటలలో సజీవ దహనమైయ్యాడు.ఇటీవల నరాల బలహీనతతో బాధపడుతున్నాడు. శనివారం సాయంత్రం నరాల బలహీనత వలన ఇంట్లో ఉన్న గాబులో కూడ పడ్డాడు.స్థానికులు గమనించి బయటకు తీశారు.ప్రతీ రోజు బీడిలు తాగే అలవాటు ఉంది. తాను ఉంటున్న రేకుల షెడ్లో శనివారం రాత్రి బీడి కాల్చిందుకు లైటర్ వెలిగించుకునే సమయంలో ప్రమా దవశాత్తు మంటలు బట్టలకు అంటుకుని మంటలలో కాలిపోయి ఉంటాడని స్థానికులు, కుటుంబ సభ్యులు పేర్కొంటున్నారు.అర్ధరాత్రి కావటంతో ఈ విషయం ను ఎవరూ గమనించలేదు. అదివారం తెల్లవారిన తర్వాత వృద్ధుడు బయటకు రాకపోవడంతో అనుమానంతో కోడలు ఇంట్లోకి వెళ్లి చూడగా మంటలలో సజీవ దానమై విలపించారు.మృతుడు కోడలు వెంకటలక్ష్మి ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహం నేలకొండపల్లి ప్రభుత్వ ఆస్పటల్ పోస్మార్టం ను నిర్వహించారు.

సూర్య
www.suryaa.com
సోమవారం 04 నవంబర్ 2024

## నేడు లింగాలపల్లి,నాయుడుపేట విద్యుత్ సరఫరా కు అంతరాయం..ఏ ఈ రమేష్..



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )-** మండల పరిధిలోని లింగాలపల్లి, నాయుడుపేట సబ్ స్టేషన్ పరిధిలోని ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు సోమవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని గండగులపల్లి ఏఈ రమేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా లింగాలపల్లి 33 కెవి ఫీడరుపై మరమ్మతులు చేయడంవలన లింగాలపల్లి నాయుడుపేట పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈ క్రమంలోనే విద్యుత్ వినియోగదారులు రైతులు అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

## విద్యుత్ షాక్ తో మృతి చెందిన మృతదేహాలను సందర్శించిన ఎమ్మెల్యే పాయం



**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)-** పట్టణ కేంద్రంలో హాలో గల గ్రేస్ మిషన్ స్కూల్ లో ఈ రోజు తెల్లవారుజామున స్కూల్‌లో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు సెక్యూరిటీ గార్డ్స్ ఉపేందర్,రత్నం, స్కూల్ గోడ పై ఉన్న జెండాను తొలగిస్తుండగా 11,kv సర్వీస్ వైర్ కు తగిలి విద్యుత్ షాపుతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. వారి మృతదేహాలను ఆదివారం ఎమ్మెల్యే పాయం గ్రేస్ మిషన్ స్కూల్ కి వెళ్లి సందర్శించి ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. అనంతరం మృతి చెందిన వారి కుటుంబ సభ్యుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. తక్షణమే ప్రమాదంపై పూర్తి దర్యాప్తు చేయాలని మణుగూరు సిఐ సతీష్ కుమార్ ని ఆదేశించారు . ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సహకార మార్కెటింగ్ శాఖ లిమిటెడ్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు



**కరకగూడెం సూర్య (మేజర్ న్యూస్)-** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం మండలంలోని వెంకటాపురం , పద్మాపురం, గ్రామాలలో సహకార సంఘం ఏరియా ఇంచార్జ్ దాసరి రవితేజ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి 2320, బి గ్రేట్ ధాన్యానికి రూ.2300 ప్రభుత్వం చెల్లిస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఇంచార్జ్ రవి, పినపాక ఇంచార్జ్ స్వరూప,సెంటర్ ఇంచర్జులు గొగ్గలి సాగర్, ఈసం రాజబాబు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతదేహాలను సందర్శించిన రేగా కాంతారావు



**మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)-** మణుగూరు పట్టణ కేంద్రంలోగ్రీస్ మిషన్ హై స్కూల్లో గోడలపై ఉన్న జెండాలను తొలగిస్తుండగా సర్వీస్ వైర్ కు తగిలి విద్యుత్ షాక్ తో మృతి చెందిన ఉపేందర్ , రత్నం మృతదేహాలను ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు, పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు .ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పే షిట్ లో యూనియన్ చందా ఎలా రికవరీ చేస్తారు..?

## - సింగరేణి యాజమాన్యానికి సిఐటియు సూటి ప్రశ్న



**కోతగిడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )-** సింగరేణి యాజమాన్యం గుర్తింపు సంఘానికి కొంతమంది కార్మికులకు వారి అనుమతి లేకుండా అక్టోబర్ నెల జీతం లో ఒక్కొక్కరికి రూ.500 చొప్పున టెంపుల్ రికవరీ కోడ్ 1835 నెం.పై రికవరీ చేసినట్లుగా మా దృష్టికి వచ్చినట్లు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు పేర్కొన్నారు. కార్మికుని అనుమతితో అతని జీతం నుండి యూనియన్ చందా కొరకు 1875 యూనియన్ కోడ్ మీద రికవరీ చేయాలి తప్ప కార్మికుల అనుమతి లేకుండా టెంపుల్ కమిటీ కోడ్ 1835 పేరిట రికవరీ చేయటం ఇది యజమాన్యానికి తగదని, ఏకపక్షంగా యూనియన్ దగ్గర నుండి కార్మికుల రికవరీకి సంబంధించిన ఆథరైజేషన్ మరియు స్టేట్మెంట్ తో సరిచూడకుండా రికవరీ చేయటం సరైన పద్ధతి కాదని దీనికి పూర్తి బాధ్యత యజమాన్యమే వహించాలని ఆయన పేర్కొన్నారు. ఎవరైతే (ఆథరేట్కాజేషన్) రికవరీ కొరకు అనువ ంతించ లేదో యజమాన్యమే పూర్తి తనిఖీ చేసుకొని వారందరికీ వెంటనే అట్టి మొత్తాన్ని తిరిగి వాపస్ చెల్లించాలని అన్నారు . ఇలాంటి విషయా లలో ఇండస్ట్రియల్ రిలేషన్ ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత సింగరేణి యాజమాన్యం పై ఉన్నదని ఆయన పేర్కొన్నారు.

# సోషలిస్ట్ సమాజాన్ని సాధించడమే అమర వీరులకు అర్పించే నిజమైన నివాళి

## -సిపిఐ ఎంఎల్ మాస్ లైన్



**కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )-** అమరవీరుల వర్ధంతి సభలో భాగంగా ఈరోజు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కొత్తగూడెం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో అమరవీరులకు జోహార్లు అర్పించారు. అమరుడురాయల సుభాష్ చంద్రబోస్ అమరుల చిత్రపటానికి నివాళులర్పించారు . అనంతరం సిపి ఐ ఎంఎల్ మాస్లైన్ కొత్తగూడెం డివిజన్ నాయకులు పెద్ద బోయినసతీష్ మాట్లాడుతూ పెట్టుబడిదారీ దోపిడీ సమాజాన్ని ఓడించి, కార్మిక, కర్షక, కష్ట జీవుల, స్త్రీలకు సమాన హక్కులను సాధించడమే అమర వీరులకు అర్పించే నిజమైన నివాళి అన్నారు. ఈరోజు కొత్తగూడెం పట్టణంలో సభ నిర్వహించడం జరిగింది. సభలో సతీష్ మాట్లాడుతూ, ప్రజలపై జరుగుతున్న పెట్టుబడిదారీ దోపిడీని, భూస్వాముల, పెత్తం దారుల అణచివేతను ఓడించాలని ఆయన అన్నారు.దేశంలో జరుగుతున్న దోపిడీ విధానానికి వ్యతిరేకంగా పోరాడుతున్న విప్లవకారులను వేల మందిని హతమాం చ్చారాన్ని నేడు కూడా, పెట్టుబడుదారే భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా పోరాడుతున్న విప్లవకారులను కాల్చి చంపుతున్నారని దీని మీద ఎటువంటి న్యాయ విచారణ లేకుండా చేస్తున్నారని కోర్టులని పాలకులు తమకనుకూలంగా ఉపయోగించుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.నేడు దేశంలో అదానీ,అంబానీల దోపిడీ పెరిగి పోతుందని, దీనికి పాలకుల వత్తాసు పలుకుతున్నారని ఆయన అన్నారు. నేడు రైతాంగానికి పండించిన పంటలకు గిట్టుబాటు ధర పాలకులు ఇవ్వటం లేదని రైతును నిండా ముంచుతున్నారని ఈ పద్ధతిని పాలకవర్గాలు మార్చుకొని రైతులకు సరైన గిట్టుబాటు ధరలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కొట్లాడి సాధించుకున్న కార్మిక చట్టాలను సవరణ చేసి కార్మిక హక్కులను రాస్తున్నారని వారికి తగిన వేతనాలు ఇవ్వడం లేదని అన్నారు. వీటి అమలకై దేశంలో కార్మిక వర్గం రైతాంగ యావత్తు ప్రజానీకమంతా ఒకటే ఉద్యమించాల్సిన అవసరం ఉందని అన్నారు.దేశంలో పాలకులు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల వలన నిరుద్యోగము పెరిగిపోయిందని,దేశంలో ప్రవేటీకరణ, సరలీకరణ, గ్లోబలైజేషన్ విధానాలతోటి దేశాన్ని సామ్రాజ్యవాదులకు, పెట్టుబడిదారీ వర్గాలకు తాకట్టు పెట్టారనీ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ,మహిళలకు రక్షణ లేదని, పేద ప్రజలకు జీవించే హక్కులు లేకుండా చేస్తున్నారని అన్నారు. విప్లవోద్యమంలో తరిమల నాగిరెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, చంద్ర పుల్లారెడ్డి,రాయల సుభాష్ చంద్రబోస్, డివి కృష్ణ, ,మాదాల నారాయణ స్వామి,కానూరి వెంకటేశ్వరరావు, పగడాల వెంకన్న. బిక్కుమియా. అరునోదయ రామారావు,పంచాది నిర్మల, జంపాల ప్రసాద్, జార్జి రెడ్డి,ైలా వాసుదేవరావు, విక్రమ్ బత్తుల వెంకటేశ్వరరావు,నీలం రామచంద్రయ్య, పోట్ల రామనరసయ్య,భోగా శ్రీరాములు, గడ్డం వెంకటరామయ్య, ధర్మన్న, బాటన్న, ఎల్లన్న,లింగన్న. కాచనాపల్లి అమరవీరులు. రాయల చంద్రశేఖర్ విప్లవ ఉద్యమంలో అసువులు బాసిన అనేకమంది అమరవీరుల ఆశయ సాధనకై ఉద్యమించాలన్నారు. ఈ సభలో అమరవీ రులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు సాయి చరణ్ సాత్విక్. రమణ, మదన్. ముఖేష్.అభి.సౌజన్య. రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## కోతుల దాడిలో వృద్ధురాలు తీవ్ర గాయాలు



**అశ్వాపురం, సూర్య ( మేజర్ న్యూస్ )-** మొండికుంట గ్రామంలో తోట కనకమ్మ అనే వృద్ధురాలిని కోతుల గుంపు వెంబడించి కరవడం వలన రెండు చేతులు విరిగినాయి.కోతుల సమస్య మల్లెల మడుగు, మొండికుంట గ్రామాలలో తీవ్రంగా ఉంది. బయట ఎక్కడెక్కడో బంధించిన కోతులను తీసుకు వచ్చి మొండికుంట సమీపంలో ని అడవి లో రోడ్డు పక్కన వదిలివేయడం తో.లోపల దట్టమైన అడవి లేక ఫల వృక్షాలు లేక మొండికుంట, మల్లెలమడుగు గ్రామాలలో కోతులు ప్రవేశస్తున్నాయి. మూడు నెలలకే అవి డబుల్ అవుతున్నాయి.. సమస్య పరిష్కారం కోసం అయా పంచా యితీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు,గ్రామ పెద్దలు, యువజనులు చిత్త శుద్ధి తో ప్రయత్నించాలి గ్రామ ప్రజలు తెలయాజెస్తునారు.

## కార్తీకమాసం సందర్భంగా మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం ప్రారంభం







**పాల్వంచ రురల్ ,సూర్య (మేజర్ న్యూస్ )-** పాల్వంచ మండలం, కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) నందు కార్తీకమాసము ప్రారంభమును పురస్కరించుకొని ఆది వారం ఉదయం దేవస్థానంలో గల శివలింగమునకు "మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం" దేవస్థాన వేదపండితులు, అర్చకులచే నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకం, హరతి, మంత్రపుష్పం తీర్థప్రసాద వితరణ కార్య క్రమాలు చేయటం జరిగింది. కార్తీకమాసం నెలరోజుల పాటు శ్రీ స్వామివారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం సాయంత్రం ఆకాశ దీపోత్సవం, దీపారాధన నిర్వహిస్తారు. ఇట్టి కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులు గోపి - మాధవి లను ఆశీర్వదించిన

## –జిల్లా బిసి సెల్ ఉపాధ్యక్షుడు బోయిన వేణు



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

మండల పరిధిలోని రాయ గూడెం గ్రామంలో బోయిన బ్రహ్మయ్య – సుశీల దంం తుల కుమారుడు గోపి – మాధవి వివాహానికి హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు బోయిన వేణు.నూతన వధూవరులు దాంపత్య జీవితంలో అన్యోన్యంగా జీవించాలని ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షుడు బోయిన రేణుక రావు, మండల యూత్ కాంగ్రెస్ నాయకుడు నంబూరి నరేష్,తీగ శ్రీను,దేగల వేణు,తోట రామ బ్రహ్మం, వెన్న పోయిన బ్రహ్మం,తేనే ఉపేందర్,లక్కం వెంకటేష్, గోపి,గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాల్లో పాల్గొన్న - మాజీ ఎంపీ నామ



ఖమ్మం (సూర్య బ్యూరో):

ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఆదివారం సాయంత్రం పలు శుభకార్యాల్లో పాల్గొన్నారు. అందులో భాగంగా ఖమ్మం కార్పొరేషన్ వైరా రోడ్డు ఎస్.ఆర్ గార్డెన్స్ లో నిర్మల హైస్కూల్ సూరపనేని శేషుకుమార్(లేటు)–నిర్మల కుమారుడు యోగిరామ్–నవీన వివాహ వేడుకకు నామ, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వర రావు హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశ్వీరదించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇల్లందు క్రాస్ రోడ్ లో పార్క్ రెస్టారెంట్ లో ఖమ్మం పిఆర్ ఈఈ గుర్రాల వెంకటరెడ్డి మనవడు రిధాన్ రెడ్డి మొదటి పుట్టిన రోజు వేడుక లో పాల్గొని చిన్నారిని ఆశ్వీరదించారు. ఈ కార్యక్రమాల్లో బిఆర్ఎస్ నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, బిఆర్ఎస్ వైరా రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ నాయకులు గొడ్డేటి మాధవరావు, మోరంపూడి ప్రసాద్ రావు, తన్నీరు రవి, వాకదాని కోటేశ్వరరావు, నామ సేవ సమితి సభ్యులు రాజేష్, రాంబాబు, కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కుర్నవల్లి సొసైటీపై విచారణ

తల్లాడ సూర్య మేజర్ న్యూస్:–

మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో గల ప్రాథమిక సహకార సంఘంలో అవినీతి,అక్రమాలు చోటు చేసుకున్నాయని పలు పత్రికలలో వరుస కథనాలు రావడంతో స్పందించిన డిసిఒ అక్టోబర్ 26న అసిస్టెంట్ రిజిస్టర్ జి శ్రీనివాసరావు తో విచారణ చేపట్టగా సభ్యత్వం లేని వాళ్లు కూడా విచారణ గదిలోకి ప్రవేశించి హై డ్రామా నడుమ రగడను సృష్టించడంతో నవంబర్ 4వ తారీకుకి వాయిదా వేయడం జరిగింది.ఈ విచారణకు సంబంధించి నోటీసు బోర్డు లో పెట్టడమే కాకుండా సొసైటీ పరిధిలో ఉన్న రంగాపురం, ముద్దునూరు,కుర్నవల్లి గ్రామల లోని సభ్యత్వం ఉన్న రైతులకు సమాచారము ఇవ్వాలని శ్రీనివాస రావు సొసైటీ సీఈఓ ఒగ్గు నరసింహారెడ్డికి ఆదేశాలు జారీ చేశారు.

# శ్రీ హరి హర సూతన్ నిత్య అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన సాదూ రమేష్ రెడ్డి దంపతులు







ఖమ్మం (సూర్య బ్యూరో):

31వ డివిజన్ పంపింగ్ వెల్ రోడ్ ప్రాంతంలో శ్రీ హరి హర సూతన్ నిత్య అన్నదాన ట్రస్టు చైర్మన్ వల్లెపు ఉపేందర్ ( లక్కీ ) స్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సాదూ రమేష్ రెడ్డి దంపతులు పాల్గొని ప్రారంభించారు . శ్రీ హరి హర సూతన్ నిత్య అన్నదాన సేవ సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప మాలధారులకు 41 రోజుల పాటు ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటల నుండి 3 గంటల వరకు కొనసాగుతుందని నిరాకులు తెలిపారు . ఈ కార్యక్రమంలో వల్లెపు సైదులు , వల్లెపు పిచ్చయ్య , రమేష్ , అఖిల్ , శ్రీనాథ్ , బన్నీ , సతీక్ , యిష్ తదితరులు పాల్గొన్నారు .

# కాంగ్రెస్ పార్టీ నుండి బహుజన ముక్తి పార్టీ లోకి వచ్చిన బాదావత్ బాలాజీ



ఖమ్మం (సూర్య బ్యూరో):

ఖమ్మం ఖానాపురం యుపిఎస్ కాలనీకి చెందిన బాదావత్ బాలాజీ ని బహుజన ముక్తి పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మట్టి ప్రసాద్ బహుజన ముక్తి పార్టీ ఖమ్మం అసెంబ్లీ ఇన్చార్జి గా నియమిస్తూ పార్టీ టవల్ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు . బాలాజీ స్వచ్ఛంద సంస్థలో పనిచేయటం సామాజిక సేవలు , బహుజన సిద్ధాంతాలు పై అతని కృషిని గుర్తించి ఈ పదవి ఇవ్వడం జరిగిందని ఖమ్మం జిల్లా అధ్యక్షులు మట్టి ప్రసాద్ అన్నారు . ఈ సందర్భంగా బహుజన ముక్తి పార్టీ ఖమ్మం జిల్లా అసెంబ్లీ ఇన్చార్జి బాదావత్ బాలాజీ మాట్లాడుతూ బహుజన ముక్తి పార్టీ యొక్క సిద్ధాంతలు నచ్చి కాంగ్రెస్ పార్టీని విడిచి బహుజన ముక్తి పార్టీలోకి రావడం జరిగిందని అన్నారు . అలాగే ఆటో యూనియన్ ఐ ఎన్ టి యూ సి సభ్యుడుగా కూడా ఉన్నాడని పేర్కొన్నాడు .

# చింతల సుజాత ఆకస్మిక మరణం సఖీజాతీయ మహిళా మండలికి తీరని లోటు

## –నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ

ఖమ్మం (సూర్య బ్యూరో):



చింతల సుజాత ఖమ్మం వైయస్సార్ నగర్ కాలనీకి చెందినవారు. పేదవారికి సహాయం చేయాలనే తపనతో ఉండేవారు. పేదవారికి సహాయం చేయడం, వైయస్సార్ నగర్ కాలనీలో ఉన్న అందర్నీ ఆదుకోవాలని తపించేవారు. సోదరీమణి చింతల సుజాత ఆకస్మికంగా యాక్సిడెంట్లో చనిపోవడం మమ్మల్ని కలచివేసింది. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాం. సఖి జాతీయ మహిళా మండలి తరపున వారి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని ఫౌండర్ అండ్ చైర్మన్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు. చింతల సుజాత చాలా యాక్టివ్ గా ఉండేవారు . బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు . శ్రీమతి సరోజినీ నాయుడు లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు ఫంక్షన్లో ఎంతో సంతోషంగా పాల్గొన్నారు. మాతో కలివిడిగా సంతోషంగా ఉండే సుజాత మమ్మల్ని విడిచి కానరాని లోకాలకు వెళ్ళినారు. కావున వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను.

# నగరంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎంపీ నామ

## –పలు కుటుంబాలకు మాజీ ఎంపీ నామ పరామర్శ





ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):

ఖమ్మం కార్పొరేషన్ 3వ, 5వ డివిజన్లలో ఆదివారం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇటీవల ఖమ్మం కార్పొరేషన్ మూడవ డివిజన్ కార్పొరేటర్ మలీదు జగన్ మృతి చెందిన విషయం విదితమే. ఈ సందర్భంగా బల్లేపల్లి లోని వారి నివాసనికి వెళ్లి జగన్ చిత్ర పటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. జగన్ మంచి రాజకీయ భవిష్యత్ వున్న బీసీ నాయకుడన్నారు. జగన్ మృతి పట్ల నామ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలానే ఖమ్మం కార్పొరేషన్, ఐదవ డివిజన్, ఖానాపురం హవేలీ, బాలాజీ నగర్ కు చెందిన యల్లంపల్లి హనుమంతరావు మాతృమూర్తి యల్లంపల్లి వరమ్మ ఇటీవల మృతి చెందగా వారి నివాసానికి వెళ్లి వరమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో నల్లమల వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ 7వ డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు లక్ష్మణ్, నరసింహారావు, కొనకంచి వర ప్రసాద్, కాట్రాల శ్రీరాములు, ఆకుల వెంకటేశ్వర్లు, పల్లెబోయిన చంద్రం, బిఆర్ఎస్ వైరా రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ నాయకులు గొడ్డేటి మాధవరావు, మోరంపూడి ప్రసాద్ రావు, పాటిబండ్ల ప్రసాద్ తో పాటు అంబటి కృష్ణయ్య, కావూరి శ్రీను, దొబ్బల నరసింహారావు, భూక్యా రమేష్, ఆత్కూరు నరేష్, నాగేందర్ సింగ్, రాజుల రామారావు, కాట్రాల దినేష్, అల్లాడి గురవయ్య, వి.రామకృష్ణ, పురం రమేష్, కె రమేష్ నామ సేవ సమితి రాజేష్, కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.